డా॥ వై.ఎస్.ఆర్.

# రైతు భరోసా

వ్యవసాయ, ఉద్యాన, మరియు పట్టు పరిశ్రమ రైతుల సచిత్ర మాస పత్రిక

సంపుటి-03 సంచిక-07 జనవరి-2023 పేజీలు - 44

## సంక్రాంతి శుభాకాంక్షలతో











చిరుధాన్యాలు..
సంపూర్ణ పోషక నెలవులు

అంతర్జాతీయ
చిరుధాన్యాల సంవత్సరం



కల్లాల్లో ధాన్యపు రాశులు - రైతు కళ్ళల్లో సంక్రాంతి కాంతులు



# ప్రత్తి తీత అనంతరం జాగ్రత్తలు







★ డిసెంబర్ నెల నుంచి ప్రత్తి తీతకు రావడం, అదే కాలంలో మంచు కురుస్తుంది కాబట్టి ఉదయం సమయంలో ప్రతి తడిసి ఉంటుంది ఉదయం ఎనిమిది గంటల తర్వాత నుంచి మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో తీయాలి.

★ ప్రత్తి తీసేటప్పుడు గులాబి రంగు పురుగు ఆశించిన దూదిని కలపకుండా జాగ్రత్త తీసుకోవాలి.

★ ప్రత్తి తీసేటప్పుడు ఎండిన ఆకులు, ఇతర చెత్త కలవకుండా తీయాలి.

★ తీసిన ప్రత్తిని నీడలో ఆరబెట్టి నిల్వ చెయ్యాలి. ప్రత్తి తీయగానే నీడలో మండేలు వెయ్యాలి ఈవిధంగా చెయ్యడం వలన తేమ తగ్గి గింజ గట్టిపడి ప్రత్తి శుభ్రంగా ఉంటుంది.

★ నిల్వ చేసిన ప్రత్తికి గాలి తగిలే విధంగా ఉంచాలి.

★ మొదటి రెండుసార్లు తీసిన ప్రత్తిని తర్వాత తీసిన ప్రత్తిని కలపకూడదు.

★ ఎట్టి పరిస్థితులలోను పంట కాలాన్ని (కార్శి పంట) పొడిగించరాదు. పంట కాలాన్ని పొడిగించటం వలన తర్వాత పంటలో గులాబి రంగు పురుగు ఉధృతి పెరుగుతుంది.

★ ప్రత్తి తీసిన అనంతరం మోళ్ళను ఆవులతో గాని గొర్రెలతో గాని మేపాలి, అనంతరం రోటోవేటర్ తో మోళ్ళను భూమిలో కలియ దున్నాలి.

★ ప్రత్తి మోళ్ళను వంట చెరుకుగా వాడడానికి నిల్వవుంచరాదు.

★ ప్రత్తి తీత అనంతరం లోతు దుక్కులు చేసుకోవాలి.

★ జిన్నింగ్ మిల్స్ వద్ద గులాబి రంగు పురుగు ఆశించిన విత్తనాలను నాశనం చెయ్యాలి.

★ జిన్నింగ్ మిల్స్ వద్ద కూడా లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చెయ్యటం ద్వారా మగ సంతతి పురుగులను నాశనం చెయ్యవచ్చు.

---


డా. పి. వెంకట సుబ్బయ్య, డా. ఎన్. రాజశేఖర్, డా.టి.జస్వంత్ రెడ్డి, డా . కే. లక్ష్మీకళ, డా. ఐ. వెంకట రెడ్డి,
డా . పి. ఎన్. శివ ప్రసాద్, డా.ఆర్.ప్రభావతి,
డా. కె. ఎల్. రావు. కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు



# డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా

వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ రైతుల సచిత్ర మాస పత్రిక



ప్రధాన సంపాదకులు
**శ్రీ చేవూరు హరికిరణ్,** ఐ.ఏ.ఎస్.
వ్యవసాయ స్పెషల్ కమీషనర్



సంపాదకులు
**శ్రీ వల్లూరి శ్రీధర్**
జాయింట్ డైరెక్టర్, ఆర్.బి.కె.

కార్యనిర్వాహక సంపాదకులు
**శ్రీ వి. హరగోపాలరాజు**

సహాయ సంపాదకులు
**శ్రీ ఎన్.సి.హెచ్. బాలు నాయక్,** డిడిఎ
**శ్రీ డి. వెంకటేశ్వర్లు,** డిడిఎ
**డా॥ బి.ఎస్. శ్రీనివాసాచార్యులు,** ఏడిఎ
**శ్రీ జె. వెంకటరావు,** ఎడిఎ
**శ్రీ కె. ఆంజనేయ కుమార్,** ఎఒ

*రచనలు పంపాల్సిన చిరునామా :*
వ్యవసాయ కమీషనర్ వారి కార్యాలయం
చుట్టుగుంట, పాత మిర్చియార్డు, గుంటూరు
E-mail : mediaproductionap@gmail.com

డా. వైఎస్ఆర్ రైతు భరోసా సంచిక డిజిటల్ ఎడిషన్
apagrisnet.gov.in అందుబాటులో ఉంది

## విషయసూచిక

జనవరి - 2023

సంపాదకీయం


| | | |
|---|---|---|
| 1. | మనది మనసున్న ప్రభుత్వం | 5 |
| 2. | సంపూర్ణ విశ్లేషణం - రైతులకు సత్ఫలితం | 6 |
| 3. | పథకం విస్తృతం - ప్రయోజనాలు అనేకం | 7 |
| 4. | జొన్న సాగు సూచనలు | 10 |
| 5. | సరైన యాజమాన్యంతో కొర్రలో మేలైన దిగుబడి | 12 |
| 6. | చిరుధాన్యాల్లో మేటి రాగి | 14 |
| 7. | చెరకు విత్తన వ్యాప్తి తెగుళ్ళు | 16 |
| 8. | పాలీహౌస్‌లో కాప్సికమ్ సాగు | 18 |
| 9. | జామ బాగా పండాలంటే | 20 |
| 10. | దానిమ్మ - బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు | 22 |
| 11. | చీడపురుగుల నివారణలో జీవ నియంత్రణ పద్ధతులు | 24 |
| 12. | పరిపక్వత నిర్ధారణ | 26 |
| 13. | సాగుకు అనువైన వెదురు రకాలు | 28 |
| 14. | పోషకాల పవర్ హౌస్ వంకాయ | 30 |
| 15. | శీతాకాలంలో పట్టుపురుగుల పెంపకం | 32 |
| 16. | సుగంధ ద్రవ్యం పుదీన | 34 |
| 17. | మిరపలో పూత, పిందె నిలవాలంటే | 36 |
| 18. | రైతుల సందేహాలు - సమాధానాలు | 37 |
| 19. | సందేహాలు - సమాధానాలు | 39 |
| 20. | సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు | 41 |
| 21. | సమీకృత రైతు సమాచార కేంద్రంపై రైతుల స్పందన | 42 |











**డా॥ వై.ఎస్.ఆర్. రైతు భరోసా సచిత్ర మాసపత్రిక సంవత్సర చందా - రూ.300/-**
యూనియన్ బ్యాంక్, గోరంట్ల శాఖ ఖాతా నెం. **069610100200430** కు నేరుగా గూగుల్ పే, ఫోన్ పే ద్వారా పంపవచ్చు. డి.డి.లు పంపాల్సిన చిరునామా : ది ఎడిటర్, డా. వై.ఎస్.ఆర్. రైతు భరోసా మాసపత్రిక, వ్యవసాయ కమీషనర్ కార్యాలయం చుట్టుగుంట, పాత మిర్చియార్డు, గుంటూరు




## సంపాదకీయం

# కల్లాల్లో ధాన్యం రాశులు.. రైతు కళ్లలో సంక్రాంతి కాంతులు

అన్నదాత ల లోగిళ్ళు కళకళలాడుతున్నాయి... కల్లాల్లో ధాన్యపు రాశులు.. రైతు కళ్ళల్లో కాంతులు..మాగాణుల్లో వారి కుప్పలు.. మెట్టలో వాణిజ్య పంటలు..కోస్తాలో కంకులు.. సీమలో వేరుశనగ గుత్తులు..ఉద్యాన పంటల సిరులు..ఇతర దేశాలకు ఎగుమతులు.. ముందస్తు ఖరీఫ్ వేడుక..అన్నదాతలకు ఆనందాల వీచిక..పంట మార్పిడి ఫలితం..చిరు ధాన్యాల సాగుకి ప్రోత్సాహం..పొలాల వద్దనే ధాన్యం కొనుగోలు..నిర్నీత గడువులోగా రైతులకు నేరుగా సొమ్ము చెల్లింపులు.. రాష్ట్ర ప్రభుత్వ సానుకూల దృక్పధం..వ్యవసాయ శాఖ సంపూర్ణ సహకారం.. ఖరీఫ్ రైతుకు సంబరం..వరసగా రెండో ఖరీఫ్ కాలానికి అత్యధిక దిగుబడుల దిశగా పయనం..ఇదీ మకర సంక్రాంతి ముంగిట ఆంధ్రప్రదేశ్ ముఖచిత్రం..రాష్ట్ర ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక..సంపూర్ణ మద్దతు...ప్రకృతి కరుణ రైతులకు నిజమైన పండుగ తెచ్చాయి. రైతుకి తన పంట అమ్ముడుపోదన్న బెంగ లేదు..తన కష్టార్జితానికి ఫలితం దక్కదన్న చింత లేదు.. ఈ ఖరీఫ్ లో 34 లక్షల టన్నుల ధాన్యం సేకరణే లక్ష్యంగా చురుగ్గా కదులుతున్న ప్రభుత్వ యంత్రాంగం..వరి పండించిన రైతులకు పూర్తి భరోసా కల్పిస్తోంది.. ఫలితంగా 2022-23 ఖరీఫ్ పంట కాలం దిగ్విజయంగా ముగిసింది. 2021-22 ఖరీఫ్ కాలంలో రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 86.51 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను పండిస్తే ప్రస్తుత ఖరీఫ్ ఆ రికార్డును అధిగమిస్తుందని అంచనాలు అందర్నీ ఆనంద పరుస్తున్నాయి. ఖరీఫ్ 2022-23 కాలంలో వరికి ప్రభుత్వం క్వింటాలుకు రూ.2040 కనీస మద్దతు ధర ఇస్తుండగా, పత్తి క్వింటాలు రూ. 14,000, మిరప క్వింటాలు రూ. 28,000 ధర పలుకుతూ రైతుల కష్టానికి తగిన ఫలితం ఇస్తోంది. రాష్ట్రంలో రబీ సాగు కూడా జోరందుకుంది. డిసెంబర్ చివరి నాటికి 25 శాతం వివిధ పంటల్లో నాట్లు పూర్తయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఇవన్నీ రాష్ట్ర అభివృద్ధికి సంకేతాలే.

మన దేశం చొరవతో ఐక్యరాజ్యసమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం 2022లోనే రాగికి మద్దతు ధర ప్రకటించి మిల్లెట్ మిషన్ 2020 విధానం ప్రకటించి రైతులకు అండగా నిలిచిన విషయం ఈ సందర్భంగా ప్రస్తావనార్హం. అంతే కాకుండా చిరుధాన్యాల సాగుని మరింత ప్రోత్సహించేందుకు హెక్టారుకు రూ.6000 వంతున ప్రోత్సాహకం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

ఇక మన వ్యవసాయ ఉత్పత్తులు మన జిల్లా, రాష్ట్ర సరిహద్దులు దాటి అంతర్జాతీయ విపణిలోకి వెళ్లేందుకు రైతులు సువిధ వ్యవసాయ పద్ధతులు అవలంబించే దిశగా కసరత్తు ప్రారంభమయింది. మన పంటలకు ధ్రువీకరణ లభిస్తే మన రైతుల కష్టానికి రెండింతల ఫలితం దక్కినట్టే. రాష్ట్ర రైతులు సంఘాలుగా ఏర్పడి పంటల సాగుని నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగా సాగు చేస్తే ఆ దిగుబడులకు ఇక తిరుగే ఉ ఒడదు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆ దిశగా సాగితే రైతులకు ఏడాదంతా పండగే.

# మనది మనసున్న ప్రభుత్వం



అర్హులైన రైతులెవ్వరూ ప్రభుత్వ సాయానికి దూరం కాకూడదు, నష్టపోకూడదు. మనదిమానవతా ప్రభుత్వం. ఒకటికి రెండుసార్లు ఆలోచించి రైతులెవరైనాదరఖాస్తు చేసుకోకుంటే అడిగి మరీ దరఖాస్తు చేయించి సాయం చేస్తున్నాం. ఇంతకన్నా రైతుకి కావలసిందేముంది...

**డా. వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా తుది విడత సాయం డిసెంబరు 27న విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి**

రైతు ఒక రూపాయి కూడా చెల్లించనవసరం లేకుండా, కేవలం ఈ-పంట నమోదు ఆధారంగా సాగు చేసిన ప్రతీ ఎకరా భూమికి బీమా రక్షణ కల్పించడం ద్వారా పంటల బీమా పథకం అమలులో ఒక వినూత్న మార్పునకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం అందరికీ తెలిసినదే. ఈ విధంగా పంటల బీమా పథకం అమలులో యూనివర్సల్ కవరేజి సాధించిన ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ గుర్తింపు పొందింది.

ఖరీఫ్ 2021లో దిగుబడి అంచనాలు, వాతావరణ అంశాల ఆధారంగా లెక్కించిన నష్టానికి పంటల బీమా పరిహారం మళ్ళీ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందుగానే అనగా జూన్ 14, 2022 న విడుదల చేశారు. పారదర్శకతకు పెద్దపీట వేస్తూ ఈ పంటల బీమా లబ్ధిదారుల జాబితా వివరాలను సామాజిక తనిఖీ నిమిత్తం రైతు భరోసా కేంద్రాలలో ప్రదర్శించారు. విడుదలచేసిన వెంటనే 2790 కోట్ల రూపాయలను రైతుల ఆధార్ అనుసంధానిత బ్యాంకు ఖాతాలలో జమ చేశారు.

లబ్ధిదారుల జాబితాల ప్రదర్శన తర్వాత వాటిలో ఏమైనా అభ్యంతరాలు వున్నా, జాబితాలో పేరు లేకున్నా సంబంధిత రైతు భరోసా కేంద్రాల ద్వారా దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హమైనవిగా గుర్తించిన 28,010 మంది రైతులకు బీమా పరిహారం 187.18 కోట్ల రూపాయలను డిసెంబర్ 27న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి విడుదల చేశారు.

## ఉదారంగా సాయానికి వెనుకాడ వద్దు

తుఫాను, భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన రైతుల పట్ల అత్యంత ఉదారంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. పంట నష్టాల వివరాల సేకరణ విషయంలో అత్యంత ఉదారంగా ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మాండూస్ తుఫాను,, భారీ వర్షాలు సహాయక చర్యలపై క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్సు ద్వారా జిల్లా కలెక్టర్లు, అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. పలు ఆదేశాలు జారీచేశారు. పంట నష్టాల వివరాల సేకరణ విషయంలో రైతులు ఎక్కడా నిరాశకు గురి కాకూడదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రంగు మారిన ధాన్యమయినా, తడిసిన ధాన్యమయినా సరే కొనుగోలు చేయట్లేదన్న మాట ఎక్కడా రాకూడదన్నారు. తక్కువ రేటుకు కొంటున్నారన్న మాట వినిపించకూడదన్నారు. ఒకవేళ రైతులు బయట విక్రయించ దలిచినాసరే వారికి రేటు (మద్దతు ధర) లభించాల్సిందేనని ఆదేశించారు. ఆ రేటు దక్కేలా చూడాల్సిన బాధ్యత కూడా అధికారులదేనన్నారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురిసిన జిల్లాల కలెక్టర్లు అంతా ఈ చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు.

పంటలు దెబ్బతిన్నచోట మళ్ళీ పంటలు వేసుకునేందుకు వీలుగా 80 శాతం సబ్సిడీ పై విత్తనాలను రైతులకు నేరుగా అందించాలని ఆదేశించారు. పంటలు దెబ్బతిన్న ప్రతీ రైతుకు వీటిని అందించాలని ఆదేశించారు. ప్రభుత్వం పట్టించుకోలేదనే మాటే రాకూడదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కలెక్టర్లు దృష్టిలో ఉంచుకోవాలన్నారు.

సమావేశంలో వ్యవసాయ, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, సిఎస్ డా. జవహర్ రెడ్డి, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి వై.మధుసూదన్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ కమీషనర్ హెచ్. అరుణ్ కుమార్, వ్యవసాయ శాఖ స్పెషల్ కమీషనర్ చేవూరు హరికిరణ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

# సంపూర్ణ విశ్లేషణ - రైతులకు సత్ఫలితం



సమీకృత రైతు సమాచార కేంద్రం..నిత్యం పన్నెండు గంటలు.. 42 మంది వ్యవసాయ పట్టభద్రులు.. సంబధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు...రైతుల సేవలో నిమగ్నమయి ఉంటున్నారు. రాష్ట్రంలోని ఏ ప్రాంతం నుంచైనా ఏ రైతయినా 155251 నెంబర్ కు ఫోన్ చేయగానే వారి సమస్య తెలుసుకుని తగు సలహాలు, సూచనలు ఇస్తారు...కావాల్సిన సమాచారం చెబుతారు. అవసరాన్ని బట్టి ఆ విషయంలో ప్రత్యేక పరిజ్ఞానం గల వారి సూచనలు కూడా వినిపిస్తారు. అయితే నిత్యం మారిపోతున్న వాతావరణ పరిస్థితుల్లో రైతులకు కొత్త సమస్యలు ఎదురవుతున్నాయి. సందేహాలు వస్తున్నాయి. ఊహించని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటికి తగు విధంగా సమాచార కేంద్రం, సిబ్బంది కూడా సిద్ధంగా ఉండాలి. అందుకోసం వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు కూడా తగు కసరత్తులు చేస్తున్నారు. అదెలాగంటే రోజూ రెండు షిఫ్టుల్లో ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 21 మంది, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు 21 మంది సిబ్బంది, సంబంధిత వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతుల నుంచి వచ్చే ఫోన్లకు సమాధానం చెబుతున్నారు. అయితే వీరంతా ఏ రోజు పనిని ఆ రోజు సమీక్షించు కోవాలి. ఆ రోజు వచ్చిన ఫోన్ కాల్స్ ను విశ్లేశించుకోవాలి. ఇందుకోసం రోజూ మధ్యాహ్నం రెండు గంటల పాటు షిఫ్టులు మారే సమయంలో కాల్ సెంటర్ సిబ్బంది, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు సంపూర్ణ విశ్లేషణ సమావేశం ఏర్పాటు చేసుకుంటారు. ఇందులో ఆ రోజు వచ్చిన ఫోన్ కాల్స్ ని సమగ్రంగా విశ్లేషిస్తారు. సిబ్బంది చెప్పిన సమాధానం తెలుసు కుంటారు. ఒకవేళ ఆ సమాధానం సంతృప్తి కరంగా లేదనుకుంటే దాన్ని ఎలా చెప్పాలో, చెప్పవచ్చో శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు వారికి విశదీకరిస్తారు. దీనివల్ల సిబ్బంది లో విశ్లేషణ సామర్థ్యం పెరుగుతుంది. తమకు తెలియని విషయాల మీద కూడా అవగాహన ఏర్పడుతుంది. సిబ్బంది రైతులతో మాట్లాడే విధానం మరింత మెరుగుపడుతుంది. ఈ సంపూర్ణ విశ్లేషణలో ఇది మొదటి దశ ఇది సత్ఫలితాలను ఇస్తోంది. ఇక రెండోది ఆయా కాలాలను బట్టి పంటపై వచ్చే చీడపీడలు, నివారణ సూచనలు, సస్యరక్షణ మందులు వాడాల్సిన పద్ధతులు, సాగు లో అనుసరించాల్సిన మెళకువల మీద కాల్ సెంటర్ సిబ్బంది చెప్పాల్సి ఉంటుంది. దీనివల్ల వ్యవసాయ పట్టభద్రులయిన కాల్ సెంటర్ సిబ్బంది లో ఆయా అంశాల మీద పరిపూర్ణ అవగాహన ఏర్పడుతుందనేది వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల అభిప్రాయం. ఇందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయ, అనుబంధ శాఖల శాస్త్రవేత్తలు మార్గదర్శకులుగా వ్యవహరిస్తుండగా, వ్యవసాయ అధికారులు సంధానకర్తలుగా కార్యక్రమం ఆద్యంతం ఆసక్తిగా జరుగుతోంది. ఉదాహరణకు మిర్చిలో నల్ల తామర పురుగు ఆవిర్భావం నష్టాలు, నివారణ చర్యల గురించి సిబ్బందిలో ఒకరు చెప్పగానే దాన్ని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్న తీరు మిగతా సిబ్బందిలో మరింత పరిజ్ఞానం పెంచుతోంది. రెండేళ్ల క్రితం ప్రారంభించిన సమీకృత రైతు సమాచార కేంద్రం ఇలా తన పని తీరు తాను మెరుగుపరుచుకుటూ రైతులకు తగిన సమయంలో తగు విధంగా ఇతోధికంగా సహాయపడుతోంది. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడుల లక్ష్య సాధన దిశగా వయనిస్తోంది. అన్నదాతల విశ్వాసాన్ని చూరగొంటోంది. రైతుల నుంచి నిరంతరం పెరుగుతున్న ఫోన్ కాల్స్, జాతీయ, అంతర్జాతీయ సంస్థలు, దేశాల ప్రతినిధులు సందర్శన అనంతరం కురిపిస్తున్న ప్రశంసలే ఈ కేంద్రం పని తీరుకు తార్కాణం.

**155251**
**660 రోజులు..**
**6.14 లక్షల కాల్స్**

**సంపూర్ణ విశ్లేషణ:** సమాచార కేంద్ర సిబ్బంది చెప్పిన ప్రతీ ఒక్క జవాబు/సలహాను కూడా పూర్తిగా విశ్లేషిస్తారు. ఆ సమాధానం/ సలహాను సరి చేయాల్సివుంటే వారిని వెంటనే ఆ రైతులతో మాట్లాడి సరిచేయిస్తారు. దీనివల్ల రైతుకు పూర్తి సంతృప్తి. సిబ్బందికి మరింత పరిజ్ఞానం.

**విశ్వవిద్యాలయాల సహకారం అమూల్యం:** ఈ కేంద్రానికి రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల సహకారం ఎనలేనిది. ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విద్యాలయం, డా. వై.ఎస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం, శ్రీ వెంకటేశ్వర పశువైద్య విద్యాలయం శాస్త్రవేత్తలు, తమ సూచనలు, సలహాలతో ఈ కేంద్ర సమాచార వాహినికి వెన్నెముకగా నిలుస్తున్నారు. రైతుల్లో విశ్వాసాన్ని పాదుకొలుపుతున్నారు.

**రైతుల ప్రతిస్పందన:** ఇదిలావుండగా నాలుగు, అయిదు రోజుల తర్వాత రైతులకు ఫోన్ చేసి సమాచార కేంద్రం సలహా/సూచన ఎంతవరకు ఫలితం ఇచ్చిందని సిబ్బంది తెలుసుకుంటారు. ఈ విధంగా ప్రతీ నిత్యం ప్రతీ ఒక్క రైతుకు ఫోన్ చేసి వారి స్పందన తెలుసుకుంటున్నారు.

**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# డా. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా
# పథకం విస్తృతం - ప్రయోజనాలు అనేకం



### క్లస్టర్‌ల వారీగా అమలు చేస్తున్న బీమా కంపెనీలు

| క్లస్టర్ సంఖ్య | బీమా కంపెనీ యొక్క పేరు Dr YSRFCI-PMBY (దిగుబడి ఆధారిత పథకం) | జిల్లాలు |
|---|---|---|
| I | AIC OF INDIA LTD | నెల్లూరు, ప్రకాశం |
| II | HDFC ERGO GIC LTD | శ్రీకాకుళం, అన్నమయ్య, తూర్పు గోదావరి |
| III | SBI GENERAL | కర్నూలు, అల్లూరిసీతారామరాజు, విజయనగరం |
| IV | AIC OF INDIA | వై.యస్.ఆర్., కాకినాడ, పార్వతీపురం-మన్యం |
| V | RELIANCE GIC LTD | అనంతపురం, ఏలూరు, గుంటూరు |
| VI | RELIANCE GIC LTD | కోనసీమ, బాపట్ల |
| VII | HDFC ERGO GIC LTD | అనకాపల్లి, పశ్చిమ గోదావరి, తిరుపతి |
| VIII | SBI GENERAL | శ్రీ సత్యసాయి, నంద్యాల, పల్నాడు, చిత్తూరు |
| IX | IFFCO TOKIO GIC LTD | విశాఖపట్నం, కృష్ణ , యన్.టి.ఆర్ |

సాగు చేసిన ప్రతి ఎకరం భూమిని రైతుపై ఏమాత్రం ఆర్థిక భారం లేకుండా పంటల బీమా క్రింద కవర్ చేయడానికి, ఖరీఫ్ 2020 నుండి డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా పథకాన్ని ప్రకటించి అమలు చేసిన విషయం అందరికీ తెలిసినదే. ప్రతిపాదించిన అన్ని పంటలకు, ఈ-పంట నమోదు, ఆధార్ బయోమెట్రిక్ పూర్తి చేసిన రైతులందరికి బీమా రక్షణ కల్పించే రాష్ట్ర ప్రభుత్వ పథకంగా ఈ పథకాన్ని అమలు చేసింది. అలాగే ఖరీఫ్ 2021 సంబంధించి బీమా పరిహారం 2,970 కోట్ల రూపాయలు జూన్ 14, 2022 న రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ పథకం అమలుకు వ్యవసాయ శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరించి, మొత్తం క్లెయిమ్ పరిష్కార బాధ్యతను స్వీకరించింది. ఖరీఫ్ 2020కి సంబంధించి, క్లెయిమ్ మొత్తం రూ.1739 కోట్లు 25 మే 2021న విడుదల చేయగా, 13 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరింది.

భారత ప్రభుత్వ అభ్యర్థన మేరకు, 2022-23 సం. ఖరీఫ్, రబీ సీజన్‌లకు సంబంధించి, అత్యంత పారదర్శకంగా ప్రస్తుతం అమలవుతున్న డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉచిత పంటల బీమా పథకాన్ని యధాతథంగా, వేరే ఎటువంటి నమోదు అవసరం లేకుండా ఇ-పంటనే ప్రామాణికంగా తీసుకుంటూ, రైతు చెల్లించవలసిన బీమా ప్రీమియం మొత్తాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే బీమా కంపెనీలకు చెల్లించే విధంగా ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY)తో కలిసి సంయుక్తంగా అమలు చేస్తోంది.



2022-23 సంవత్సరంలో దిగుబడి ఆధారంగా భారత ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేయబడే Dr YSRFCI-PMFBY పథకానికి సంబంధించి ఎంపిక చేయబడిన పంటల వివరాలు మరియు మార్గదర్శకాల G.O.Ms.No.66, ది 24.11.2022 ద్వారా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది.

అలాగే వాతావరణ ఆధారిత పథకాన్ని డాక్టర్ YSR FCI పథకంగా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే అమలు చేయడం జరుగుచున్నది మరియు దీనికి సంబంధించి ఉత్తర్వులు G.O.Ms.No.67, ద్వారా తేదీ 24.11.2022న జారీ చేసింది.

# 2022 ఖరీఫ్ సీజన్‌కి జిల్లాల వారీగా పంటల వివరాలు

| జిల్లా | Dr YSRFCI-PMFBY | | | RWBCIS |
|---|---|---|---|---|
| | గ్రామ యూనిట్ | మండల యూనిట్ | జిల్లా యూనిట్ | మండల యూనిట్ |
| శ్రీకాకుళం | వరి | మొక్కజొన్న | | |
| విజయనగరం | వరి | మొక్కజొన్న | | |
| విజయనగరం | | నువ్వులు | ప్రత్తి (వర్షాధారం) | |
| పార్వతీపురం-మన్యం | వరి | ప్రత్తి (వర్షాధారం) | | అరటి |
| పార్వతీపురం-మన్యం | | మొక్కజొన్న | | |
| అల్లూరి సీతారామరాజు | వరి | మొక్కజొన్న | పసుపు | |
| అల్లూరి సీతారామరాజు | | రాగి | | |
| విశాఖపట్నం | | వరి | | |
| అనకాపల్లి | వరి | | | |
| కాకినాడ | వరి | | | |
| తూర్పు గోదావరి | వరి | | మినుములు | అరటి |
| కోనసీమ | వరి | | | అరటి |
| పశ్చిమ గోదావరి | వరి | | | |
| ఏలూరు | వరి | | మినుములు | ప్రత్తి (వర్షాధారం) |
| కృష్ణా | వరి | | | పసుపు |
| యన్.టి.ఆర్ | వరి | ఎండుమిరప (నీటిపారుదల) | మొక్కజొన్న | |
| యన్.టి.ఆర్ | | ప్రత్తి (వర్షాధారం) | పెసలు | |
| గుంటూరు | వరి | | మినుములు | ఎండుమిరప (వర్షాధారం) |
| గుంటూరు | | | | ప్రత్తి (వర్షాధారం) |
| బాపట్ల | వరి | | కందులు | ఎండుమిరప (వర్షాధారం) |
| బాపట్ల | | | మినుములు | ప్రత్తి (వర్షాధారం) |
| పల్నాడు | వరి | కందులు | | ఎండుమిరప (వర్షాధారం) |
| పల్నాడు | | | | ప్రత్తి (వర్షాధారం) |
| ప్రకాశం | వరి | కందులు | మినుములు | ఎండుమిరప (వర్షాధారం) |
| ప్రకాశం | | సజ్జలు | | ప్రత్తి (వర్షాధారం) |
| ప్రకాశం | | ఎండుమిరప (నీటిపారుదల) | | |
| యస్.పి.యస్. నెల్లూరు | వరి | వేరుశనగ (నీటిపారుదల) | | |
| వై.యస్.ఆర్.కడప | వరి | ప్రత్తి (వర్షాధారం) | కందులు | బత్తాయి |
| వై.యస్.ఆర్.కడప | | | ప్రత్తి (నీటిపారుదల) | వేరుశనగ (వర్షాధారం) |
| వై.యస్.ఆర్.కడప | | | జొన్న | |
| వై.యస్.ఆర్.కడప | | | మినుములు | |
| వై.యస్.ఆర్.కడప | | | ఉల్లిపాయలు | |

# 2022 ఖరీఫ్ సీజన్‌కి జిల్లాల వారీగా పంటల వివరాలు

| జిల్లా | Dr YSRFCI-PMFBY | | | RWBCIS |
|---|---|---|---|---|
| | గ్రామ యూనిట్ | మండల యూనిట్ | జిల్లా యూనిట్ | మండల యూనిట్ |
| వై.యస్.ఆర్.కడప | | | పసుపు | |
| అన్నమయ్య | | కందులు | | టమాటో |
| అన్నమయ్య | | వరి | | వేరుశనగ (వర్షాధారం) |
| కర్నూలు | వరి | మొక్కజొన్న | సజ్జలు | వేరుశనగ (వర్షాధారం) |
| కర్నూలు | | కందులు | కొర్రలు | ప్రత్తి (వర్షాధారం) |
| కర్నూలు | | ఎండుమిరప (నీటిపారుదల) | ఉల్లిపాయలు | |
| కర్నూలు | | జొన్న | | |
| కర్నూలు | | ఆముదం | | |
| కర్నూలు | | ప్రత్తి (నీటిపారుదల) | | |
| నంద్యాల | వరి | ప్రత్తి (నీటిపారుదల) | జొన్న | వేరుశనగ (వర్షాధారం) |
| నంద్యాల | | మొక్కజొన్న | సజ్జలు | ప్రత్తి (వర్షాధారం) |
| నంద్యాల | | కందులు | కొర్రలు | |
| నంద్యాల | | మినుములు | ఉల్లిపాయలు | |
| నంద్యాల | | ఎండుమిరప (నీటిపారుదల) | | |
| అనంతపురం | ప్రత్తి (వర్షాధారం) | కందులు | | బత్తాయి |
| అనంతపురం | | వరి | | దానిమ్మ |
| అనంతపురం | | జొన్న | | టమాటో |
| అనంతపురం | | మొక్కజొన్న | | వేరుశనగ (వర్షాధారం) |
| అనంతపురం | | ఎండుమిరప (నీటిపారుదల) | | |
| శ్రీ సత్య సాయి | కందులు | వరి | రాగి | బత్తాయి |
| శ్రీ సత్య సాయి | | మొక్కజొన్న | | టమాటో |
| శ్రీ సత్య సాయి | | | | వేరుశనగ (వర్షాధారం) |
| చిత్తూరు | | వరి | | టమాటో |
| చిత్తూరు | | రాగి | | వేరుశనగ (వర్షాధారం) |
| చిత్తూరు | | కందులు | | |
| తిరుపతి | వరి | | సజ్జలు | వేరుశనగ (వర్షాధారం) |



# జొన్న సాగు సూచనలు

జొన్న సాగులో ఎదురవుతున్న ఉత్పాదకత అవరోధాలు పరిష్కార మార్గాలు మన రాష్ట్రంలో పండించే జొన్న పంట సాగులో ఎదురవుతున్న ఉత్పాదక అవరోధాలు వాటిని అధిగమించేందుకు సూచించిన పరిష్కార మార్గాలను గురించి తెలుసుకుందాం.

**1. విత్తన శుద్ధిని పాటించక పోవుట :** జొన్న పంటలో వచ్చే బంకకారు తెగులు, నల్ల కాండం కుళ్ళు తెగుళ్ళ బారి నుండి పంటలను కాపాడు కొనుటకు విత్తన శుద్ధిని విధిగా ఆచరించాలి.



**పరిష్కారం :** ఒక కిలో విత్తనానికి 3 గ్రాముల థైరమ్ లేదా కాప్టాన్ లేదా 1.5 గ్రాముల ట్రెబ్యుకొనజోల్ 2 శాతం మందును కలిపి విత్తన శుద్ధి చేయాలి.

**2. సేంద్రీయ ఎరువులు వాడక పోవుట :** సేంద్రీయ ఎరువులను తగు మోతాదులో పంటకు అందించనట్లైతే, భూసారం దెబ్బతినటంతో పాటు, చీడ పీడల సమస్యలు పెరగటం, చేలు త్వరగా బెట్టకు వచ్చే పరిస్థితులు ఏర్పడతాయి.



**పరిష్కారం:** ఒక ఎకరానికి 4 టన్నులు పశువుల ఎరువును దుక్కిలో వేయాలి.



**3. జొన్నను ఏక పంటగా సాగు చేయటం :** జొన్నను ఏక పంటగా కాకుండా, ఇతర పంటలతో కలిపి సాగు చేసినట్లయితే, ఎక్కువ లాభదాయకంగా ఉంటుంది.

**పరిష్కారం:** ఖరీఫ్ జొన్న మరియు కంది పంటలను 2:1 నిష్పత్తిలో వేసుకోవాలి.

**4. కలుపు సమస్య :** వరి మాగాణులలో రబీలో సాగు చేసే జొన్న పంటలో కలుపు సమస్య ఎక్కువగా ఉంటుంది. సకాలంలో కలుపు నివారణ చర్యలు చేపట్టనట్లైతే, దిగుబడులు తగ్గే అవకాశం ఉంది.

**పరిష్కారం :** విత్తిన వెంటనే ఒక ఎకరాకు 800 గ్రాముల అట్రాజిన్ 50 శాతం పొడిని 250 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. జొన్న మల్లె నివారణకు, జొన్నమల్లె మొలకెత్తిన తర్వాత ఒక లీటరు నీటికి 50 గ్రా. అమ్మోనియా సల్ఫేటును గాని, 200 గ్రా. యూరియాను గాని కలిపి మల్లెపై పిచికారి చేయాలి, లేదా 2,4-డి సోడియం సాల్ట్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**5. ఎరువుల యాజమాన్య పద్ధతులను సరిగా ఆచరించకపోవుట:**

ఎరువుల వాడకంలో సమతుల్యత లోపించినట్లైతే అది పంట పెరుగుదల, నాణ్యత, దిగుబడులపై వ్యతిరేక ప్రభావం చూపిస్తుంది.

**పరిష్కారం :** వర్షాధార పంటకు 24-32 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాష్ నిచ్చే ఎరువుల్ని వేయాలి. నీటి పారుదల క్రింద సాగు చేసే పంటకు, ఎకరానికి 32-40 కిలోల నత్రజని, 24 కిలోల భాస్వరం, 16 కిలోల పొటాష్ ఎరువుల్ని వేయాలి. నత్రజని ఎరువును రెండు సమ దఫాలుగా, విత్తేటపుడు మోకాలు ఎత్తు పైరు దశలో వేయాలి.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



**పోషకాల జొన్న ఆరోగ్యంలో మిన్న**



**6. కత్తెర పురుగు సమస్య :** ఈ మధ్యకాలంలో కత్తెర పురుగు మొక్కజొన్నతో పాటు జొన్న పంటను కూడా ఆశించి నష్టం కలుగజేస్తుంది.

**పరిష్కారం :** జొన్న పంట 20-30 రోజుల దశలో ఉన్నప్పుడు 5 శాతం వేప గింజల కషాయాన్ని లేదా అజాడిరాక్టిన్ 1500 పి.పి.ఎమ్ మందును ఒక లీటరు నీటికి 5 మి.లీ. చొప్పున పిచికారి చేయాలి. 40-50 రోజుల దశలో 10 కిలోల తవుడు మరియు 2 కిలోల బెల్లాన్ని 2-3 లీటర్ల నీటిలో 24 గంటలు నానబెట్టి దీనికి 100 గ్రా. థయోడికార్బ్ కలిపి విషపు ఎరను తయారు చేసుకుని పొలంలో వినియోగించుకోవాలి. ఒక లీటరు నీటికి 0.3 మి.లీ. స్పైనోసాడి 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిపోల్ మందును కలిపి పిచికారి చేయాలి.

**7. మొవ్వ తొలుచు ఈగ :** జొన్న పంటకు నష్టం చేసే చీడలలో మొవ్వ తొలుచు పురుగు ఒక ముఖ్యమైన చీడగా గుర్తించబడింది.

**పరిష్కారం :** ఖరీఫ్ జొన్నని సాధ్యమైనంత వరకూ జులై 15వ తారీఖులోగా విత్తుకోవాలి. విత్తనం విత్తేటపుడు, మీటరు సాలునకు 2 గ్రా. వంతున కార్బోఫ్యూరాన్ గుళికలను సాలులో వేయాలి.

ఒక లీటరు నీటికి 1.5 గ్రా. థయోడికార్బ్ లేదా 1 మి.లీ. సైపరామిథ్రిన్ లేదా ల్యామ్డా సైహాలోథ్రిన్ 5 సి.ఎస్. 2 మి.లీ. చొప్పున కలిపి పిచికారి చేయాలి.

**8. బంకకారు తెగులు :** ఈ తెగులు సోకినట్లయితే కంకులలోని గింజ నాణ్యత దెబ్బతింటుంది. కాబట్టి ఈ తెగులు నివారణకు సరియైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

**పరిష్కారం :** ఒక కిలో విత్తనానికి 3 గ్రాముల కాప్టాన్ లేదా థైరం విత్తనశుద్ధి చేయాలి. ఒక లీటరు నీటికి 2.5 గ్రా. మ్యాంకోజెబ్ లేదా 0.5 మి.లీ. ప్రొపికొనజోల్ మందును కలిపి పిచికారి చేయాలి.



"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."



కొర్రలు
తిందాం
కొలెస్ట్రాల్
నియంత్రిద్దాం

# సరైన యాజమాన్యంతో కొర్రలో అధిక దిగుబడి

ఇటీవల కాలంలో ఆరోగ్యరీత్యా కొర్రలలో ఉన్న పోషక విలువలు ఔషధగుణాల పరంగా కొర్ర ప్రాముఖ్యత బాగా పెరిగినది. కొర్ర స్వల్పకాలిక పంట బెట్ట పరిస్థితులను తట్టుకోగలిగిన పంట. వేసవిలో కొర్ర పంటను నీటి వసతి కింద జనవరి మాసంలో సాగుచేసినట్లయితే మంచి దిగుబడులను పొందవచ్చు. కొర్ర సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటించితే అధిక దిగుబడులు సాధించవచ్చును.

**రకాల ఎంపిక:**

కొర్ర పంటలో అధిక దిగుబడినిచ్చు రకాలు:

ఎస్.ఐ.ఎ. - 3085, సూర్యనంది - (ఎస్.ఐ.ఎ. 3088), ఎస్.ఐ.ఎ. 3156, గరుడ - (ఎస్.ఐ.ఎ. 3222), రేనాడు - (ఎస్.ఐ.ఎ. 3223), మహానంది - (ఎస్.ఐ.ఎ. 3159)

**విత్తనం విత్తడం:** ఎకరాకు వరుసల్లో విత్తడానికి 2 కిలోల విత్తనం సరిపోతుంది. వెదజల్లే పద్ధతికి 4-5 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తిన మొలకశాతం పెంచడానికి విత్తనాన్ని రాత్రి పూట గంటలు నానబెట్టి (మొలకరాక ముందే) తరువాత నీటిని తీసివేసి విత్తనాన్ని పలుచటి గుడ్డ మీద పోసి విత్తనానికి ఇసుక కలిపి (1 కిలో విత్తనానికి 1 కిలో ఇసుక కలిపి) పొలంలో చల్లడం ద్వారా తక్కువ తేమతో మొలక శాతం పెరిగి మొక్కల సాంద్రత బాగుండి దిగుబడులు పెరగడానికి అవకాశం ఉంటుంది. విత్తనం చల్లిన

తరువాత బల్లతోకాని చెట్టుకొమ్మలతో కాని విత్తనాన్ని మట్టికింద పడేలా చదునుచేయాలి.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 3 గ్రా॥ థైరామ్ లేదా మాంకోజెబ్ లేదా 2 గ్రా॥ ట్రైసైక్లోజోల్ లేదా 2 గ్రా॥ కార్బండిజమ్ చొప్పున విత్తన శుద్ధిచేసి చేయాలి.

**విత్తుదూరం:** సాళ్ళ మధ్య 22 సెం.మీ దూరం, సాళ్ళలో మొక్కల మధ్య 7.5 సెం.మీ. దూరం ఉ ండేలా విత్తుకోవాలి. విత్తిన రెండు వారాలలోపు ఒత్తు మొక్కలను తీసివేయాలి.



"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

**గులాబి రంగు పురుగు:** లార్వాలు మొవ్వును తొలిచి తినడం వలన మొవ్వు చనిపోతుంది. పూత దశలో ఆశించినట్లయితే వెన్నులు తెల్లకంకులుగా మారుతాయి. దీని నివారణకు వేప గింజల కషాయం 5% (5 మి.లీ లీటరు నీటికి) లేదా థయోడికార్బ్ 1 గ్రా॥ లీటరు నీటికి లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 18.5%యస్.సి. 0.3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.



**కాండం తొలుచు పురుగు:**



ఈ పురుగు కాండాన్ని తొలచటం వలన మొక్కలు సరిగా ఎదగక చనిపోతాయి, దీని నివారణకు వేప గింజల కషాయం 5% (5 మి.లీ లీటరు నీటికి) లేదా థయోడికార్బ్ 1 గ్రా॥ లీటరు నీటికి లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 18.5% యస్.సి. 0.3 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**ఆర్మీ వార్మ్:** దీని లద్దె పురుగులు మొక్కలు పెరిగే దశలో ఆకులను వెన్నులను కొరికి తినివేస్తాయి. దీని నివారణకు క్లోరోపైరిఫాస్ 2 మి.లీ లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 18.5% యస్.సి. 0.3 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా॥ లేదా స్పైనోసాడ్ 45% ఎస్.సి. 0.3 మి.లీ. లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి.

**తుప్పు తెగులు :** ఈ తెగులు శిలీంధ్రం వలన కలుగుతుంది.



ఆకుల మీద రెండువైపులా గోధుమ రంగు కలిగిన చిన్న చిన్న ఉబ్బెత్తు మచ్చలు ఏర్పడుతాయి. ఈ మచ్చలు ఆకు తొడిమ మరియు కాండం మీద కూడాఏర్పడతాయి. ఈ మచ్చలు ఎక్కువ అయిన ఎడల ఆకులు ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రా॥ల మాంకోజబ్ కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

**అగ్గి తెగులు:** ఎదిగిన మొక్కల ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి. ఇవి ఆకులు అంతటా వ్యాపించడం వలన ఆకులు ఎండి రాలిపోతాయి. కంకికాడపై మచ్చలు ఏర్పడినప్పుడు కాండం విరిగి, కంకిలో తాలుగింజలు ఏర్పడతాయి. దీని నివారణకు కాప్టాన్ లేదా థైరమ్‌తో 3 గ్రా/కిలో విత్తనాలకు కలిపి విత్తన శుద్ధిచేయాలి. లీటరు నీటికి కార్బండిజమ్ 1 గ్రా॥ లేదా మాంకోజెబ్ 2.5 గ్రా॥ లేదా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా॥ కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలి.

**వెర్రికంకి తెగులు:** తేమతో కూడిన వాతావరణంలో ఆకుల అడుగువైపున బూజులాంటి శిలీంధ్రం పెరుగుదలకనిపిస్తుంది. అలాంటి ఆకులు ఎండి పీలికలుగా కనిపిస్తాయి. మొవ్వులోని ఆకులు సరిగా విచ్చుకోవు. మొక్క నుండి బయటకు వచ్చిన కంకులలో గింజల ప్రదేశంలో ఆకువచ్చని ఆకులు మాదిరిగా మారి కనిపిస్తాయి. దీని నివారణకు 1 గ్రా॥ థైరమ్ లేక కాప్టాన్ లేక మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి. లేదా లీటరు నీటికి మెటలాక్సిల్ 1 గ్రా॥ లేదా మాంకోజెబ్ 2.5 గ్రా॥ కలిపి పంటపై పిచికారీ చేయాలి.



**పంటకోత:** మొక్కలు పసుపు రంగులోకి మారి కంకిలోని గింజలు గట్టిగా ఉన్నప్పుడు పంటను కోయాలి. కంకులను ఎండబెట్టి నూర్పిడి చేసి గింజలను వేరుచేయాలి. గింజలు బాగా ఎండబెట్టి నిల్వచేసుకోవాలి.

డా॥ యల్. మాధవీలత, డా॥ టి.యం. హేమలత, డా॥ యం.శాంతి ప్రియ, డా॥ వి. సుమతి, డా॥ యమ్. హేమంత్ కుమార్, డా॥ బి. వజంత, కె.ఆర్. ఠాగూర్, వ్యవసాయ పరిశోధనా స్థానం, పెరుమాళ్ళపల్లె.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# చిరుధాన్యాల్లో మేటి రాగి

అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం

INTERNATIONAL YEAR OF MILLETS 2023



రాగి పంట చిరుధాన్యాలలో ప్రధానమైనది. రాగి పంట ఆహార దాన్యంగాను మరియు పశువుల మేతకు ఉపయోగ పడుతుంది. రాగి పంటను వేసవిలో జనవరి మాసంలో సాగుచేసినట్లయితే అధిక గింజ మరియు చొప్ప దిగుబడిని పొందవచ్చును. వేసవి రాగిసాగులో అనువైన రకాలను ఎంపిక చేసుకొని తగిన సస్యరక్షణ మరియు సాగు మెళకువలను కింద తెలిపిన సూచనలను పాటించాలి.

**నేలలు:** ఇసుక మరియు బరువు నేలలు అనుకూలం, నీరు ఇంకని భూములు సాగుకు పనికి రావు.

**రకాల ఎంపిక:** రాగిపంటలో అధిక దిగుబడిని పొందడానికి అనుకూలమైన రకాలు.

| రకము | ఋతువు | పంటకాలం (రోజులు) | దిగుబడి (క్వి/ఎ) | గుణగణాలు |
|---|---|---|---|---|
| వకుళ | ఖరీఫ్ రబీ | 105-110 | 14-16 | బెట్టను మరియు అగ్గి తెగులును, కొంత వరకు తట్టుకొనును. |
| శ్రీచైతన్య | ఖరీఫ్ | 110-115 | 12-16 | పైరు ఎత్తుగా పెరిగి పిలకలు బాగా వస్తాయి. అగ్గి తెగులును తట్టుకొనును. |
| గోదావరి | ఖరీఫ్ రబీ | 120-125 | 12-16 | అన్ని ఋతువుల్లో పండించవచ్చు. పైరుకు ఎక్కువగా పిలకలు వస్తాయి. |
| తిరుమల | అన్ని కాలాలకు | 115-120 | 14-16 | అగ్గి తెగులును తట్టుకొంటుంది. చొప్ప దిగుబడి ఎక్కువ. |
| వేగావతి | అన్ని కాలాలకు | 110-115 | 14-16 | అగ్గి తెగులును మరియు పాము పొడ తెగులును తట్టుకొంటుంది. పైరు పడిపోదు. |
| సువర్ణముఖి | అన్ని కాలాలకు | 105-110 | 14-15 | వరిమాగాణుల్లో సాగుచేయడానికి అనుకూలం, అగ్గి తెగులు మరియు పాముపొడ తెగులును తట్టుకుంటుంది. |
| ఇంద్రావతి | అన్ని కాలాలకు | 115-120 | 14-15 | అగ్గి తెగులు మరియు పాముపొడ తెగులును తట్టుకుంటుంది. |
| గౌతమి | అన్ని కాలాలకు | 115-120 | 14-15 | అగ్గి తెగులు మరియు పాముపొడ తెగులును తట్టుకుంటుంది. కోత సమయంలో పైరు పడిపోదు. |
| గోస్థని | అన్ని కాలాలకు | 115-120 | 14-15 | అగ్గి తెగులు మరియు పాముపొడ తెగులును తట్టుకుంటుంది. |

“సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి”

**విత్తన మోతాదు, విత్తన శుద్ధి మరియు విత్తడం:** వెదజల్లే పద్ధతికి 4 కిలోల విత్తనం సరిపోతుంది. నారు నాటడానికి 3 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తన శుద్ధి చేయడానికి 2 గ్రా।। కార్బండిజమ్ లేదా ట్రైసైక్లోజోల్75% డబ్ల్యు.పి. లేదా 3 గ్రా।। మాంకోజెబ్ మందును ఒక కిలో విత్తనానికి చొప్పున కలపాలి.

నేరుగా వెదజల్లె పద్ధతిలో మొలక శాతం బాగా రావాలంటే విత్తనాన్ని 10-12 గంటలు నీటిలో నానబెట్టి తరువాత పలుచటి గుడ్డలో కొద్దిసేపు ఆరబెట్టి ఇసుకలో కలిపి నేరుగా పొలంలో పలుచగా చల్లుకోవాలి. చల్లిన తరువాత బల్లకాని లేదా కంపతో గాని మట్టిని లాగాలి.

**నారు మడి యాజమాన్యం:** ఒక ఎకరా పొలంలో రాగి నారు నాటుకోవడానికి 5 సెంట్లు విస్తీర్ణం (200 చ.మీ) లో నారుమడిని తయారు చేసుకోవాలి. బాగా చివికిన పశువుల ఎరువును తగినంతగా చల్లి 2 కిలోల సూపర్ ఫాస్ఫేటును చల్లుకోవాలి. నారుమడి కొంత ఎత్తుగా తయారు చేయాలి. విత్తన శుద్ధి చేసిన విత్తనాన్ని పలుచగా నారుమడిలో చల్లుకోవాలి. తర్వాత నారుమడిని తడుపుతూ రావాలి. నారుమడిలో నారును ఎప్పటికప్పుడు గమనించి సస్యరక్షణ చర్యలు చేపట్టిన యెడల ఆరోగ్యవంతమైన నారు తయారవుతుంది.

**పొలం తయారీ - ఎరువుల యాజమాన్యము :** పొలాన్ని బాగా దుక్కి చేయాలి. ఎకరానికి 2-4 టన్నుల బాగా చివికిన పశువుల ఎరువును మరియు 12 కిలోలు భాస్వరంను సింగిల్ సూపర్ ఫాస్ఫేటు రూపంలో 75 కిలోలు మరియు 8 కిలోలు పొటాష్‌నిచ్చే 15 కిలోలు మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రూపంలో వేసి బాగా కలియ దున్నాలి. నత్రజనిని యూరియా రూపంలో రాగి నారు నాటేముందు ఎకరానికి 26 కిలోలు నారు నాటిన తర్వాత 25-30 రోజుల తర్వాత (కలుపు తీసిన తరువాత) మళ్లీ 26కిలోలు పంటకు అందించాలి.

**కలుపు నివారణ:** నారు నాటిన తర్వాత 1-2 రోజుల లోపు (నీరు పెట్టిన తరువాత) తడి నేల ఉన్నప్పుడు పెండిమిథాలిన్ 30% కలుపు మందు ఎకరానికి 600 మి.లీ. మందును 200 లీ నీటిలో కలిపి (3 మి.లీ/లీటరు నీటికి) కలుపుకుని పిచికారి చేసి కలుపును నివారించవచ్చును. (కలుపు మందు వేసిన తరువాత నీరు పెట్టరాదు). నారు నాటిన 30 రోజుల లోపు కూలీల ద్వారా తొలికలతో కలుపునుతీయించిన నేల గుల్లబారి,పంటకు గాలి, వెలుతురు, పోషకాలు బాగా అంది, పిలకలు మరియు కంకులుబాగా ఏర్పడడానికి అవకాశముంటుంది. అలా కూలీలుదొరకని పక్షంలో ఎకరానికి 400 గ్రా।। 2,4-డి సోడియం సాల్ట్ 80% పొడిమందును 200 లీటర్లు నీటికి కలుపుకుని (2 గ్రా / లీటరు నీటికి) కలుపు మొక్కలపై పిచికారి చేసి కలుపును నివారించవచ్చును.

**నీటి యాజమాన్యము:** వేసవిలో రాగి పంటను నీటి వసతి కింద సాగు చేస్తారు కావున పంటను కీలక దశలలో బెట్టకు గురికాకుండా నీరు పెట్టాలి. నారు నాటిన తర్వాత పైరుబాగా వేర్లు తొడిగే దాకా అంటే నాటిన 5-7 రోజుల తురవాత పులకతడి ఇవ్వాలి.రాగి పంటకు కనీసము 5-6 తడులు ఖచ్చితంగా ఇవ్వాల్సిన అవసరముంటుంది. నాటేముందు, పిలకలువేసేదశ, చిరుపొట్టదశ, పూతదశ మరియు గింజకట్టే దశలలో నీటి ఎద్దడి లేకుండా పంటకు నీరు అందించినయెడల అధిక దిగుబడులు పొందే అవకాశముంటుంది.



రాగులు తీసుకో.. రోగాలు తగ్గించుకో.

డా।। యల్. మాధవీలత, డా।। టి.యం. హేమలత, డా।। యం.శాంతి ప్రియ, డా।। వి. సుమతి, డా।। యమ్. హేమంత్ కుమార్, డా।। బి. వజంత, కె. ఆర్. తాగూర్, వ్యవసాయ పరిశోధనా స్థానం, పెరుమాళ్ళపల్లె.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# చెరకు విత్తన వ్యాప్తి ద్వారా తెగుళ్ళు



మన రాష్ట్రంలో చెరకు పంటను దాదాపు లక్ష హెక్టార్లలో సాగు చేస్తున్నారు. చెరకు పంటను మామూలుగా రైతులు డిసంబరు, జనవరి మాసాలలో నాటి సంవత్సరం తరువాత పంటను నరుకుతారు. చాలావరకు రైతాంగం నరికిన పంట నుండి కార్శీ తీస్తారు. అంటే మొక్క తోట కొట్టిన తర్వాత ఆ మోడెంల నుండి పెంచబడు తోటలనే కార్శీ తోట అంటారు. ఈ కార్శీ తోటలనే వివిధ ప్రాంతాలలో బోడు, మోడెం, పిలక, మొద్దు తోటలని పిలుస్తారు. రైతులు మొక్కతోట నుండి మొదటి కార్శీ, మొదటి కార్శీ నుండి రెండవ కార్శీ తర్వాత మూడు, నాలుగు కార్శీతోటలను తీసే అలవాటు మన రైతులకు ఉంది. కార్శీ తోటల సంఖ్య పెరిగిన, కొద్ది దిగుబడులు తరుగుతూ వస్తాయి. అంతేకాక కార్శి పొలంలో యాజమాన్యం సరిగా లేనప్పుడు భూసారం తగ్గి చీడపీడల ఉధృతి కూడా పెరుగుతుంది. మొక్కకు మూలం విత్తనం. శ్రేష్ఠమయిన బీజము, బలమైన మొక్కనిస్తుంది. అంతే కాకుండా నాణ్యతకల్గిన విత్తనం వాడితే అధిక దిగుబడులు పొందవచ్చు. చెరకులో శాఖీయ పద్ధతి ద్వారా ప్రవర్ధనం చేయడం వల్ల ముచ్చెల ద్వారా చాలా రకాల తెగుళ్ళు వ్యాప్తి చెందుతాయి. దీని వల్ల చెరకు దిగుబడులు మరియు రసనాణ్యత బాగా తగ్గిపోతాయి. చెరకు విత్తనం మరియు మోళ్ళ ద్వారా కొన్ని ముఖ్యమైన తెగుళ్ళైన ఎర్రకుళ్ళు తెగులు, కాటుకతెగులు, వడలు తెగులు, గడ్డిదుబ్బు తెగులు, పసుపు ఆకు తెగులు ఆశించి పంటను నష్టపరుస్తాయి. ఈ తెగుళ్ళ నుండి పంటను కాపాడుకోవటానికి కొన్ని యాజమాన్య చర్యలు పాటించినట్లయితే మంచి దిగుబడులను పొందవచ్చు.



**1. ఎర్రకుళ్ళు తెగులు :** చెరకు పంటను ఆశించే తెగుళ్ళలో ఎర్రకుళ్ళు తెగులు చాలా ముఖ్యమైనది, ప్రమాదకరమైనది. ఈ తెగులు ఆశించడం వల్ల ఉధృతిని బట్టి చెరకు దిగుబడిలో 40 నుండి 90 శాతం వరకు రస నాణ్యతలో 42 నుండి 51 శాతం వరకు తగ్గుతాయి. వర్షాలు ఎక్కువ పడి, గాలిలో తేమ ఎక్కువగా ఉంటే ఈ తెగులు సోకిన మొక్కల ద్వారా, ముచ్చెల ద్వారా మొక్క తోటలోను, మోళ్ళ ద్వారా కార్శీతోటలలోను, శిలీంధ్రముతో కలిసిన మట్టి ద్వారా, సాగునీటి ద్వారా వ్యాప్తి చెందుతుంది. **యాజమాన్యం:** ఎ) తెగులు సోకని ఆరోగ్యకరమైన తోటల నుండి విత్తనాన్ని సేకరించి నాటడంద్వారా ముచ్చెల ద్వారా వ్యాప్తిని అరికట్టవచ్చు. బి) మొక్కతోటలలో గనుక తెగులు గమనిస్తే కార్శీ చేయరాదు. అలాంటప్పుడు తెగులుకి తట్టుకొనే రకాలైన 2003 వి 46, 2005 టి 16. కో 7706, 87 ఎ 298, 86 వి 96, 83 వి 15, 93 ఎ 145 వంటి రకాలను సాగు చేసుకోవడం మంచిది. సి) తెగులు సోకిన పొలంలో చెరకు నరికిన తర్వాత నాలుగు నెలలు ఇతర పంటలు వేసికాని లేదా చెరకు వేయకుండా ఉండడం వంటి యాజమాన్య పద్ధతులు అనుసరించి ఈ తెగులు ఉధృతిని అదుపులో ఉంచవచ్చు. డి) చెరకు నాటేటప్పుడు విత్తనాన్ని ఒక శాతం కార్బండిజమ్ మందు నీటిలో 15 ని॥ల పాటు ముంచి నాటుకోవాలి.



**2. కాటుక తెగులు/ కొరడా తెగులు:** ఈ తెగులు మన రాష్ట్రంలో చెరకు సాగుచేసే అన్ని ప్రాంతాలలోను కనబడుతుంది. ప్రస్తుతం ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్న 87 ఎ 298 కార్శీ తోటలలో ఈ తెగులు ఎక్కువగా సోకుతుంది. ఈ తెగులు వలన చెరకు దిగుబడిలో 68 నుండి 80 శాతం వరకు నష్టం కలుగజేస్తుంది. **యాజమాన్యం: విత్తన శుద్ధి:** విత్తనపు ముచ్చెల ద్వారా సోకే తెగులును అరికట్టడానికి విత్తనపు ముచ్చెలను వేడి నీటిలో52 డిగ్రీ సెంటీగ్రేడ్ వద్ద 30 నిముషాలు కాని, గాలితో మిళితమైన నీటి ఆవిరిలో 51 డిగ్రీ సెంటీగ్రేడ్ వద్ద 2 గంటలు కాని తేమతో మిళితమైన వేడి గాలిలో 54 డిగ్రీ సెంటీగ్రేడ్ వద్ద రెండున్నర గంటలు కాని శుద్ధి చేసి నాటుకోవాలి. ప్రొపికొనజోల్ మందు 0.5 మి.లీ 1 లీటరు నీటికి కలిపిపిచికారిచేసి మరలా 30 రోజుల తర్వాత 1మి.లీ.లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. నెల రోజుల తర్వాత తెగులు కనిపిస్తే తెగులు సోకినకొరడాలను తవ్వి తగులబెట్టిన తరువాత ప్రొపికొనజోల్ మందును పిచికారీ చేసి దీనిని అరికట్టవచ్చు.

**5. పసుపు ఆకు తెగులు:** ఈ తెగులు వైరస్ వల్ల కలుగుతుంది. మన రాష్ట్రంలో సాగుచేయు 2003 వి 46, 86 వి 96, కో 86032, 93 ఎ 145 మరియు 83 వి 15 రకాలలో ఈ తెగులు ఎక్కువగా కనిపిస్తుంది. ఈ తెగులు ఆశించడం వలన దిగుబడులు 80–100 శాతం వరకు కూడా తగ్గే అవకాశం ఉన్నది. **యాజమాన్యం:** ఎ) తెగులు సోకని తోటల నుండి విత్తనాన్ని సేకరించుకోవాలి. బి) ఈ తెగులు పేను బంక పురుగు ద్వారా ఒక మొక్క నుండి ఇంకొక మొక్కకు వ్యాప్తి చెందుతుంది కాబట్టి ఈ పేనుబంక పురుగులను అరికట్టడానికి డైమిథోయేట్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. సి) టిష్యు కల్చర్ ద్వారా ఉత్పత్తి చేసిన మొక్కలను నాటినట్లయితే ఈ తెగులు నుండి పంటను కాపాడవచ్చు.





**4. వడలు తెగులు:** ఈ మధ్యకాలంలో చెరకు పంటలో వడలు తెగులు ఆశించి, దాదాపు 50–100% వరకు దిగుబడులు తగ్గుతున్నాయి. ఈ తెగులు ఆశించడం వల్ల రసనాణ్యత కూడా బాగా తగ్గుతుంది. తెగులు సోకిన ముచ్చెల ద్వారా, శిలీంద్రం కళ్ళద్వారా, సాగునీటిద్వారా ఈ తెగులు వ్యాప్తిచెందుతుంది. **యాజమాన్యం:** ఎ) తెగులు సోకని, ఆరోగ్యవంతమైన తోటల నుండి విత్తనంను సేకరించాలి. బి) తోట నరికిన తర్వాత చెరకు చెత్తవేసి కాల్చి వేయాలి. సి) వరి లేదా పప్పు దినుసులతో పంట మార్పిడి చేసుకోవాలి. డి) జీవనియంత్ర మందులైన ట్రైకోడెర్మా హరిజియానమ్ మందులను 2 కిలోలు ఒక ఎకరాకు ఏదైనా సేంద్రియ ఎరువులో కలిపి ముచ్చెలు నాటేముందు చాళ్ళలో వేసి నాటుకోవాలి.

**3. గడ్డి దుబ్బు తెగులు:** ఈ తెగులు సూక్ష్మాతి సూక్ష్మమైన ఫైటోప్లాస్మా అనే క్రిమి వలన వస్తుంది. ఈ తెగులు కో 7602, కో 62175,కో 7805, కో సి 671 రకాలకు ఎక్కువగా సోకుతుంది. మొక్క తోటల కన్నా కార్శీ తోటలలో ఈ తెగులు ఉధృతి ఎక్కువగా వుంటుంది. **యాజమాన్యం:** ఎ) ఈ తెగులు విత్తనపు ముచ్చెల ద్వారా వ్యాప్తి చెందుతుంది కాబట్టి ఆరోగ్యకరమైన తెగులు సోకని తోటల నుండి విత్తనాన్ని సేకరించాలి. బి) తెగులు అక్కడక్కడ కనిపించినప్పుడు తెగులు సోకిన దుబ్బులను సమూలంగా తీసి తగులబెట్టాలి. తెగులుఎక్కువగా సోకితే ఒక్క కార్శీకే పరిమితం చేయాలి. సి) ఈ తెగులు కొన్ని రకాల కీటకాల ద్వారా వ్యాప్తి చెందుతుంది కాబట్టి వ్యాప్తిని నివారించడానికి డైమిథోయేట్ 2 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.



---

**డా॥టి.యం. హేమలత, డా॥బి. వజంత, డా॥ఎల్. మాధవీలత, కె.ఆర్. ఠాగూర్, డా॥యం. శాంతిప్రియ, డా॥వి. సుమతి మరియు డా॥యం. హేమంత్ కుమార్** వ్యవసాయ పరిశోధనా స్థానం, పెరుమాళ్ళపల్లె

# పాలీహౌస్‌లో కాప్సికమ్ సాగు





శీతాకాలపు పంట అయినప్పటికీ షేడ్‌నెట్, పాలీహౌస్‌లలో సంవత్సరం పొడుగునా ఈ పంటను పండించవచ్చు. అధిక ఉష్ణోగ్రతలు ఉండే ప్రాంతాలలో ఏప్రిల్-మే నెలలు తప్పించి మిగతా కాలంలో పాలీహౌస్‌లోనూ, అధిక వర్షాలు పడే ప్రాంతాలలో వర్షాకాలం తప్ప మిగతా కాలంలో సాగుచేసుకోవచ్చు.

## పాలిహౌస్ సాగుకు అనువైన రకాలు

**ఎరుపు:** ఇంద్ర,నటాష, ఇన్‌స్పిరేషన్

**పసుపు:** ఓరబెల్లి, స్వర్ణ, బకాట

**ఆకుపచ్చ:** బాంచి, భారత్, గ్రీన్‌గోల్డ్

**విత్తన నమోదు:** ఒక యూనిట్ పాలీహౌస్‌కు (560 చ.మీ) 10 గ్రా. విత్తనం సరిపోతుంది. నారును ప్రోట్రేలలో పెంచుకుని నాటుకోవాలి.

**నారుమడి తయారీ:** ఒక పాలీహౌస్ (560 చ.మీ) విస్తీర్ణానికి సరిపడా నారు పెంచుటకు 1 మీ. వెడల్పు × 5 మీ. పొడవు గల బెడ్స్ మూడు సరిపోతాయి. 40 రోజుల వయస్సు ఉన్న నారును సాధారణంగా నాటుకోవాలి. ఆరోగ్యవంతమైన నారు పొందుటకు ప్రోట్రేలలో కోకోపీట్, వర్మి కంపోస్ట్ (3:1 నిష్పత్తి)తో నింపి నారును పెంచుకోవాలి.



**నాటే సమయం:** జులై నుండి నవంబరు వరకు నాటుకోవచ్చు. ఫాగర్స్ ఉన్న ఎడల పాలీహౌస్‌లో సంవత్సరం పొడవునా సాగుచేయవచ్చు. లేని ఎడల ఏప్రిల్, మే నెలల్లో అధిక ఉష్ణోగ్రతలకు పూత రాలుతుంది.

**నాటటం:** నారు వయస్సు 35-40 రోజులున్నప్పుడు పాలీహౌస్‌లో బెడ్లలో నాటుకోవాలి. ఒకవేళ నారు వయస్సు పెరిగినట్లయితే తలలు తుంచి నాటాలి. 80 సెం.మీ వెడల్పు, 15 సెం.మీ ఎత్తు గల బెడ్స్‌ను పాలీహౌస్ పొడుగునా తయారుచేసుకొని వాటి మీద 60 × 60 సెం.మీ లేదా 60 × 50 సెం.మీ. దూరంలో కుదురుకి ఒక మొక్క చొప్పున నాటుకోవాలి. నారుకు ఇమిడాక్లోరోప్రిడ్ మందులో 10 నిమిషాలు ముంచి నాటుకోవాలి. నాటిన 20-30 రోజుల తరువాత కాపర్ ఆక్సీక్లోరైడ్ మందు ద్రావణం మొక్క పాదులలో పోసిన ఎడల మొదలు కుళ్లు తెగులును అరికట్టవచ్చు.

**ఎరువుల యాజమాన్యం:** ఒక్కో పాలీహౌస్‌కు (560 చ.మీ) ఆఖరి దుక్కిలో 1.5 టన్నుల పశువుల ఎరువు, 30 కిలోల వేపపిండి వేయాలి. నాటటానికి ముందు 3 కిలోల డి.ఎ.పి 1 కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ బెడ్ల మీద సమానంగా చల్లాలి. జింకు లోపనివారణకు 3 కిలోల జింక్ సల్ఫేట్‌ను ఒక యూనిట్ పాలీహౌస్‌కు వేయాలి. లేదా 2 గ్రా. జింక్ సల్ఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. సూక్ష్మధాతు లోపాలు రాకుండా నెలకు ఒకసారి సూక్ష్మధాతు మిశ్రమాన్ని 5 గ్రా. లీటరు నీటిలో కలిపి

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

పిచికారీ చేసుకోవాలి.

**అంతరకృషి:** మొక్కలు నాటిన తరువాత మనుషులతో రెండుసార్లు కలుపు తీసినచో సరిపోతుంది.

**నీటి యాజమాన్యం:** డ్రిప్ ద్వారా నీరు అవసరాన్ని బట్టి పెట్టాలి. వాతావరణం మబ్బుగా ఉన్నప్పుడు పాలీహౌస్‌లో ఉన్న షేడ్‌నెట్ తొలగించాలి.

**ట్రేసింగ్:** మొదటిగా వచ్చే పూతను, పిందెలను జాగ్రత్తగా గోటితో తుంచాలి. ప్రతి మొక్క నుండి 3-4 కొమ్మలను మాత్రమే పెరగనివ్వాలి. బలంగా ఉన్న కొమ్మపైన మాత్రమే పూతను ఉంచాలి.



**స్టేకింగ్:** పాలిహౌస్‌లో బెడ్లమీద 2.5 మీ. ఎత్తులో జి.ఐ. వైరుతో ఒక్కొక్క మొక్కల వరుసకు ఒక వరుస వైరును పైపులకు కట్టాలి. ఈ విధంగా కట్టిన వైరుకు మొక్క మొదలులో ప్లాస్టిక్ వైరుతో వదులుగా కట్టాలి.

## సస్యరణ

నారు నాటిన 20 రోజులకి పాలీహౌస్‌లో తామర పురుగులు ఆశించే అవకాశం ఉంది. ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఫిప్రినిల్ 2 మి.లీ లేదా స్పైనోసాడ్ 0.25 మి.లీ. లీటరు నీటిలో కలిపి ఆకు అడుగుభాగం తడిచేలా పిచికారీ చేయాలి.

**క్రింది ముడత:** తెల్లనల్లి పురుగులు ఆకుల నుండి రసాన్ని పీల్చటం వలన ఆకులు క్రిందకి (తెల్లనల్లి) ముడుచుకుని తిరగబడిన పడవ ఆకారంలో కనబడతాయి. ఆకుల కాడలు సాగి ముదురు ఆకుపచ్చగా మారతాయి. మొక్కల పెరుగుదల ఆగిపోయి లేత ఆకులు ముద్ద కడతాయి. దీని నివారణకు డైకోఫాల్ 5 మి.లీ. లేదా నీటిలో కరిగే గంధం 3 గ్రా. లీటరు నీటిలో కలిపి పిచికాచీ చేయాలి.

**సూచనలు:** పాలిహౌస్ తలుపులు ఎప్పుడూ మూసి ఉంచాలి. పాలిషీట్‌పై పేరుకుపోయిన మట్టిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. వేసవిలో ఎండలు ఎక్కువగా ఉన్నప్పుడు ఫాగర్స్‌ను 30-45 నిమిషాలకు 5-10 సెకన్ల పాటు మాత్రమే వదలాలి.






**వెంకట సతీష్ కూచి, కె.వెంకట సుబ్బయ్య, యం.రాఘవేంద్రారెడ్డి, టి.విజయనిర్మల, జె.వెంకట సతీష్, ఎ.దేవివరప్రసాద్‌రెడ్డి, వి.దీప్తి, ఇ.కరుణశ్రీ**

డా. వైఎస్ఆర్‌హెచ్‌యు, కృషి విజ్ఞానకేంద్రం, వెంకటరామన్నగూడెం, ఆంధ్రప్రదేశ్


**"చీడపీడలపై మీ సందేహాలను 8331056149 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

# జామ మెరుగ్గా పండాలంటే

చిరుధాన్యాలు తినండి.. ఆరోగ్యంగా ఉండండి.

జామలో పోషక విలువలు అధికంగా ఉండడం వల్ల దీన్ని పేదవారి ఆపిల్ గా వ్యవహరిస్తారు. జామలో విటమిన్ సి, విటమిన్ ఎ అధికంగా వుంటాయి. అంతే కాకుండా మినరల్స్, పోటాషియం, మెగ్నీషియం, పీచు పదార్థం కూడా సమృద్ధిగా ఉంటాయి. జామలో పండుఈగ, పిండినల్లి, నులిపురుగులు, ఆంత్రక్నోస్ కుళ్ళు, గజ్జి తెగులు ప్రధాన సమస్యలు.

**పిండినల్లి :** పిండినల్లి జామను అధికంగా ఆశించి తోటలకు నష్టాన్ని కలిగిస్తుంది. ఎకరానికి ఎక్కువ చెట్లు వేయడం వల్ల, నీరు ఇంకని భూముల్లో జామ తోటలు వేయడం వల్ల గాలిలో తేమ శాతం పెరిగి పిండినల్లి అధికంగా కనిపిస్తుంది. తల్లి, పిల్ల పురుగులు గుంపులుగా ఆకు అడుగుభాగాన, కొమ్మల చివర కాయలను ఆశించి రసం పీలుస్తాయి. ఆకులు ఎర్రబడతాయి. కొమ్మలు ఆకారాన్ని కోల్పోతాయి. పిండినల్లి ఉధృతమయినపుడు ఆశించిన కాయలు రాలిపోతాయి. పిండినల్లి స్రవించిన తేనెలాంటి జిగురు పదార్థంపై మసి తెగులు కూడా వృద్ధి చెంది కాపు తగ్గే అవకాశం ఉంది. పిండినల్లి నివారణకు అల్లిన రెక్క పురుగు, అక్షింతల పురుగు అనే బదనికలను తోటలో విడుదల చెయ్యాలి. ఆశించిన కొమ్మలను కత్తిరించి నాశనం చెయ్యాలి. అసిఫేట్ 1 గ్రాము లేదా డైక్లోరోవాస్ 1 మిలీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసి పిండినల్లిని నివారించవచ్చు.

నులిపురుగులు: మేలాయిడోగయిన్ జాతికి చెందిన నులిపురుగుల వల్ల ఈ సమస్య వస్తుంది. ఆశించిన మొక్కల ఆకులు పసుపు రంగుకి మారి రాలిపోతాయి. కొమ్మలు, రెమ్మలు ఎండిపోతాయి. మొక్కల్లో ఎదుగుదల లోపించి కాపు తగ్గిపోతుంది. ఈ నులిపురుగుల సమస్య నివారణకు పశువుల ఎరువుతో పాటు 250 గ్రా వేపపిండి, నులి పురుగు గుడ్లను ఆశించి నాశనం చేసే పాసిలోమైసెస్ లితేసినస్ శిలీంధ్రం 25 గ్రా లేదా కార్బో ఫ్యూరాన్ గుళికలు 60 గ్రా ఒక్కొక్క మొక్కకు వేయాలి.





**ఆంత్రక్నోస్ కుళ్ళు:** ఆకులు, లేత కొమ్మలు, కాయలు గోధు మ రంగు లోకి మారి ఎండి పోతాయి. పక్వానికి వచ్చిన కాయలపై గుండ్రటి గోధుమ రంగు మచ్చలు ఏర్పడి చిన్న, చిన్న గుంతలు కనిపిస్తాయి. ఈ మచ్చల మధ్య భాగం గులాబీ రంగులో ఉండి కాయలు కుళ్ళిపోతాయి. ఈ కుళ్ళు నివారణకు ఎండిన రెమ్మలు, కొమ్మలను కత్తిరించి, కుళ్ళిన పండ్లను కోసి పొలానికి దూరంగా కాల్చి నాశనం చేయాలి. తరువాత కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా లేదా కార్బండిజం 1 గ్రా లీటరు నీటికి కలిపి కాయ తయారయ్యే సమయంలో కాయ పూర్తిగా తడిచేలా 10-15 రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు పిచికారీ చెయ్యాలి.

**గజ్జి :** పచ్చి కాయలపై తుప్పు లేదా గోధుమ రంగులో చిన్న వలయాకారపు మచ్చలు ఏర్పడతాయి. తరువాత ఈ మచ్చలు మధ్యలో పగిలి మధ్యలో గుంటలు ఏర్పడి అంచులు ఎత్తుగా ఉంటాయి. అటువంటి కాయలు సరిగా పెరగక గట్టిగా

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"



తయారయి రాలిపోతాయి. ఈ తెగులు నివారణకు ప్రోపికొనజోల్ 1 మిలీ లేదా కార్బండిజం మాంకోజెబ్ 2 గ్రా లీటరు నీటికి కలిపి 10–15 రోజుల వ్యవధిలో పిచికారీ చెయ్యాలి.

తెగులు వ్యాప్తి అరికట్టడానికి 1 శాతం బోర్డో మిశ్రమం లేదా 3 గ్రా కాపర్ ఆక్సిక్లోరైడ్ లీటరు నీటికి కలిపి 10–15 రోజుల వ్యవధిలో పిచికారీ చెయ్యాలి.

**పండుఈగ:** ★ జామ కాయ పక్వానికి రాక ముందే పండుఈగ కాయలపై శరీర వెనుక భాగంలో ఉన్న పదునైన స్టయిలెట్ ను గుచ్చి గుడ్లు పెడుతుంది.

★ గుడ్ల నుండి బయటపడిన పిల్ల పురుగులు కాయల్లోని గుజ్జును తింటూ ఉండడం వల్ల, కాయ లోపల కుళ్లిపోయి కందిపోయినట్టు కనిపిస్తుంది. కాయ వంకరగా తయారవుతుంది.

★ పండు ఈగ ఆశించిన కాయలు రాలిపోతాయి. మార్కెట్లో ధర పలకదు. రైతుకు చాలా నష్టం కలుగచేస్తుంది.

★ పండు ఈగ ఆశించిన కాయలపై సూదితో గుచ్చినట్టుగా రంధ్రాలు, మచ్చలు ఉంటాయి. పండ్లను కోసి



చూస్తే అందులో పిల్ల పురుగులు కనిపిస్తాయి. పిల్ల పురుగులు కాయ నుండి బయటకు వచ్చి భూమిలో కోశస్థ దశను గడుపుతాయి.

**సస్యరక్షణ../యాజమాన్యం../నియంత్రణ:** మే..జూన్ నెలలో జామ తోటను దున్నుకోవాలి. దీనివల్ల పండు ఈగ కోశస్థ దశలు నాశనమవుతాయి. రాలిపోయిన, పండు ఈగ ఆశించిన పండ్లను తీసి నాశనం చెయ్యాలి. కాయలు పిందె దశలో ఉన్నప్పుడే మలాథియాన్ 2 మిలీ లీటరు నీటికి కలిపి పిచికారీ చెయ్యాలి.

★ పిందె దశ నుండి మిథైల్ యుజినాల్ ఎరలను ఎకరానికి 6–8 చొప్పున అమర్చి, నెలకోసారి మార్చాలి.



★ మిథైల్ యుజినాల్ 2 మిలీ మలాథియాన్ 2 మిలీ లీటరు నీటికి కలిపి ఈ ద్రావణంలో నానబెట్టిన చిన్న చిన్న చెక్క ముక్కలను ప్లాస్టిక్ సీసాలలో అమర్చి పెట్టి, తోటల్లో అక్కడక్కడ అమర్చి లేదా సీసాలను దారంతో వేలాడదీసి సీసా అడుగున బాగా పులిసిన గంజిని ఉంచితే పండుఈగ ఉధృతిని తగ్గించవచ్చు.

ఈగ ఉధృతి అధికంగా ఉన్నప్పుడు 100 గ్రా బెల్లం లేదా పులిసిన గంజి 5 మిలీ మలాథియాన్ మట్టి పాత్రల్లో పోసి తోటల్లో అక్కడక్కడ అమర్చి పండు ఈగ ఉధృతిని తగ్గించాలి.

కాయ పిందె దశలో ఉన్నప్పుడే తక్కువ ధర ఉన్న కవర్లు తొడిగి కూడా పండు ఈగ నుండి జామ పండ్లను రక్షించవచ్చు.



డా. కె.ఉమామహేశ్వరి, ఉద్యాన విభాగం, పెట్లూరు



# దానిమ్మ బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు

మన రాష్ట్రంలో సాగుచేసే పండ్ల తోటల్లో దానిమ్మ ఒకటి. ఇటీవల కాలంలో దానిమ్మ రైతులకు బ్యాక్టీరియా మచ్చ తెగులు ప్రధాన సమస్యగా తయారైనది. దీని నివారించలేక తోటలను సైతం తీసివేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయి. ఈ తెగులును కట్టడి చేయడానికి సమగ్రమైన యాజమాన్య చర్యలు పాటించవలసిన అవసరం ఉంది. సాధారణంగా ఈ తెగులు 27 నుండి 37 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత, 70% పైగా గాలిలో తేమ ఉండే జులై – అక్టోబరు మాసాల్లో తీవ్రంగా ఉంటుంది. తెగులు సోకిన చెట్లకు అంట్లు కట్టడం వల్ల నర్సరీలలోనే ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. తెగులు సోకిన కొమ్మల్లో ఆకులపై అక్కడక్కడా, క్రయాకృతిలేని నీటితడి మచ్చలు ఏర్పడతాయి. క్రమేణా ఈ మచ్చలు పెరిగి 2-5 మి.మీ. వ్యాసం కలిగి మధ్యభాగం నిర్జీవంగా ఉంటుంది. ఈ మచ్చలు మొదట మెరుస్తూ ఉండి, తర్వాత లేత గోధుమ రంగుకు మారతాయి. మచ్చచుట్టూ పసుపురంగు వలయం ఏర్పడుతుంది. మచ్చలు ఒక దానితో ఒకటి కలిసిపోయి ఆకులు ఎండిపోతాయి. నీటి తడిమచ్చలు కొమ్మలు, కాయలపై కూడా గమనించవచ్చు. తెగులు ఆశించిన ప్రాంతాల్లో కణజాలం కుళ్లి కొమ్మ అక్కడికక్కడ విరిగిపోతుంది. కాయలపై నీటి తడి మచ్చలు నలుపు రంగుకు మారి లేదా y లేదా x ఆకారంలో పగుళ్లు ఏర్పడతాయి. కాయలు నాణ్యతను కోల్పోయి మార్కెట్‌కు పనికి రావు. కాండంపై ఏర్పడిన మచ్చల వల్ల కాండం కుళ్లి, కణజాలం దెబ్బతిని, నేల నుండి నీరు, పోషకాలు మొక్క పైభాగాలకు అందక మొక్కలు చనిపోతాయి. ఈ తెగులు అంటు మొక్కలు, కత్తిరింపుకు వాడే పనిముట్లు, గాలితో కూడిన వర్షాల ద్వారా తెగులు వ్యాప్తి చెందుతుంది. అంటువ్యాధిలా వ్యాప్తి చెందే ఈ బ్యాక్టీరియా మచ్చ తెగులు నివారణకు సమగ్ర యాజమాన్య చర్యలు చేపట్టాలి. మొక్కలను సిఫార్సు చేసిన (4×4 మీ.) దూరంలో నాటుకోవాలి. కొమ్మ కత్తిరింపుకు వాడే కత్తెరలను తప్పనిసరిగా సోడియం హైడ్రోక్లోరైడ్ ద్రావణంలో 30 నిమిషాలు ఉంచాలి. తెగులు సోకిన భాగాలు అంగుళం క్రింది వరకు కత్తిరించి నాశనం చేయాలి. కత్తిరించిన భాగంలో 1% బోర్డో మిశ్రమం పూయాలి. చెట్ల పాదుల్లో ఎకరాకు 8-10 కిలోల బ్లీచింగ్ పౌడర్ చల్లాలి. ఇలాచేయడం వల్ల రాలిన ఆకుల్లో ఉన్న బ్యాక్టీరియా నశిస్తుంది. సిఫార్సు చేసిన రసాయనిక ఎరువులను మాత్రమే వాడాలి. కత్తిరింపుల తరువాత కొత్తగా వచ్చే చిగుర్లపైన 10 లీ.నీటికి 30 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్, 5 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్ కలిపి పిచికారీ చేయాలి. సెప్టెంబర్ – అక్టోబర్ మాసాల్లో వచ్చే పూతను పంటకు వదిలినట్లయితే పంటను ఈ తెగులు బారినుండి కాపాడుకోవచ్చు.



రసాయన ఎరువులతో పాటు జింకు సల్ఫేట్ 2 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ 2 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ 2 గ్రా. బోరిక్ యాసిడ్ 1 గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసినట్లయితే రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. దానిమ్మకు నీటి అవసరం తక్కువ. అవసరమైన మేరకు మాత్రమే నీరు ఇవ్వాలి. ఎక్కువగా నీరు పెట్టిన ఎడల చిగుర్లు ఎక్కువగా వచ్చి, బ్యాక్టీరియా వ్యాప్తికి అనుకూలమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయి.

డా. శ్రీలతా వాణి,
డా. కిషోర్ బాబు,
డా. కిషోర్ వర్మ
ఏరువాక కేంద్రం,
గుంటూరు

# చిత్రమాలిక



నాయకత్వానికి గుర్తింపు : వ్యవసాయశాఖకు జాతీయ స్థాయిలో లభించిన లీడర్‌షిప్ అవార్డును ముఖ్యమంత్రికి చూపిస్తున్న డా. పూనం, చేవూరు హరికిరణ్, జి. శేఖర్‌బాబు



పరామర్శ : నెల్లూరు జిల్లాలో మాండూస్ తుఫాన్ బాధితులకు భరోసా ఇస్తున్న వ్యవసాయశాఖామంత్రి



సహాయ చర్యలపై సమీక్ష : మాండూస్ తుఫాను సహాయ చర్యలపై తక్షణం స్పందించాలని ఉన్నతాధికారులకు సూచనలిస్తున్న ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి



ఆసక్తి : కంచికచర్ల రైతుభరోసా కేంద్రం సేవల గురించి తెలుసుకుంటున్న బ్రిటీష్ డిప్యూటీ హైకమీషనర్ గారెత్ విన్ ఓవెన్



సేవల విస్తరణ : విజయవాడలో డిసెంబర్ 28న రైతుబజార్ ప్రారంభించిన వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# చీడపురుగుల నివారణలో జీవ నియంత్రణ పద్ధతులు

**కొర్ర గంజి తాగుదాం.. రోగానికి దూరమవుదాం.**

ప్రకృతిలో సహజ సిద్ధంగానే వీటియొక్క సంతానోత్పత్తి అధికంగా ఉండుట వలన వీటిని సమగ్ర సస్యరక్షణ పద్ధతులలో ఒక ముఖ్యసాధనంగా వాడుతున్నారు. ఉదాహరణ: గ్రుడ్ల పరాన్నజీవి – ట్రైకోగ్రామా



- ప్రత్తికాయ తొలుచు పురుగు నివారణకు 4 ట్రోకోగ్రామా కార్డులు ఎకరానికి ఎనిమిది సార్లు పది రోజుల వ్యవధిలో విడుదల చేయుట వలన నియంత్రించగలము.
- వరినాశించు కాండం తొలుచు పురుగు, ఆకు ముడత పురుగు నివారణకు 4 ట్రైకోగ్రామా కార్డులు మూడుసార్లు పది రోజుల వ్యవధిలో వాడాలి.
- చెరుకు నాశించు కాండం తొలుచు పురుగు, మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు, కత్తెర పురుగుల నివారణకు ట్రైకోగ్రామా కార్డులు 4 ఎకరాకు 5 సార్లు విడుదల చేసిన ఎడల సత్ఫలితాలు పొందగలరు.
- మిరపలో శనగపచ్చ పురుగు, ఆముదం నామాల పురుగు, క్యాబేజీ రెక్కల పురుగు నివారణలో భాగంగా ట్రైకోగ్రామా గ్రుడ్ల పరాన్నజీవి ఒక మంచి జీవనియంత్రణ పద్ధతిగా ఉపయోగించవచ్చు.



**గొంగళి పురుగు నాశించు పరాన్నజీవి:** అపలంటేరిస్, బ్రాకస్, కిలోనస్, కాక్లిటోరియా

**కొశస్థ దశ నాశించు పరాన్నజీవి:** బ్రాకిమేరియా, జ్యంతో పింప్లో మొదలైనవి.



**2. బదనికలు:** ఈ బదనికలు వివిధ పంట పొలాల్లో హాని కారక పురుగులను భుజించి తమ సంతతిని పెంపొందించుకుంటూ పంటలలో నష్టపరిమాణాన్ని తగ్గిస్తాయి. బదనికల సంఖ్య అధిక శాతంలో ఉంటే రసాయనిక చర్యలు చేపట్టవలసిన అవసరం లేదు.

**ఉదా:** సాలీడ్లు, తూనీగలు, అల్లిక రెక్కల పురుగులు, అక్షంతాల పురుగులు, గొల్లభామ మొదలైనవి.

**3. రోగాలు కలుగజేసే సూక్ష్మజీవులు (జీవ రసాయనాలు):** చీడపురుగులకు రోగం కలుగజేసే క్షిమత కలిగిన సూక్ష్మజీవులను ఆధారం చేసుకొని ఈ జీవరసాయనాలు తయారు చేయబడతాయి. ఈ రోగకారక సూక్ష్మక్రిములను పురుగు మందుల వలే పిచికారీ చేయవచ్చు. పురుగులు తేలికగా రోగానికి గురై చనిపోవటం జరుగుతుంది. ప్రయోగశాలలో ఈ జీవరసాయనాలను వృద్ధి చేసి ఉపయోగించుట వలన తక్కువ ఖర్చుతో పురుగుల నియంత్రణ సాధ్యపడడమే కాక వాతావరణ కాలుష్యం కూడా తగ్గుతుంది.

## జీవరసాయనాలు 3 రకాలు

### 1. బ్యాక్టీరియా ఆధారిత జీవరసాయనాలు



ఈ రసాయనాలు పురుగు యొక్క శరీరంలో ప్రవేశించిన 7 గంటల లోపు రోగ లక్షణాలు కనపడతాయి. బ్యాక్టీరియా జీవరసాయనాలు

“సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి”



వాడకం వలన చనిపోయిన పురుగులు వాటి యొక్క ముందు కాళ్లతో ఆకులను, కొమ్మలను పట్టుకొని వేలాడుతుంటాయి. పొడి, ద్రవ రూపంలో లభ్య మయ్యే ఈ జీవరసాయనాలకు డి.టి. ఫార్ములేషన్ (లేక) బి.టి. మందులు అని వాడుక భాషలో పిలుస్తారు.

ఉదా: బాసిల్లస్ తురింజినెన్సిస్, బాసిల్లస్ లేంటిమార్బస్, బాసిలస్ సీరియస్ (1 గ్రా (లేక) 1 మి.లీ. లీటరు నీటికి) రెక్కల జాతి పురుగులైన శనగపచ్చపురుగు, పొగాకు లద్దె పురుగు, నామాల పురుగు, కాండం తొలుచు పురుగు వంటి పురుగుల లార్వాలను రోగగ్రస్తం చేయుట వలన ఉధృతి తగ్గుతుంది.

## 2. శిలీంధ్ర ఆధారిత జీవరసాయనాలు (కీటకనాశన శిలీంధ్రాలు)

ఈ రసాయనాలు పురుగుల శరీరంపై దాడిచేసి లోపలికి ప్రవేశిస్తాయి. ఆశించిన శిలీంద్రపు రకాన్ని బట్టి పురుగు శరీరంపై తెలుపు, నలుపు లేదా ఎరుపు రంగులతో బూజుపదార్ధం ఏర్పడుతుంది. పురుగు శరీరం గట్టిగా మారుతుంది.



ఉదా: బవేరియా బాసియానా, మెటారైజియం ఎనైసొప్లి, వెర్టినిల్లీయం లికాని (5 గ్రా. లీటరు నీటికి), రసంపీల్చే పురుగులు – పేను బంక, తామర పురుగులు, తెల్లదోమ, చెదలు, పొలుసు పురుగు మొదలైన పురుగులను ఈ శిలీంధ్ర జీవ రసాయనాల ద్వారా అదుపు చేయవచ్చు.

## 3. వైరస్ ఆధారిత జీవరసాయనాలు

మనుషులలో ఏ రకంగా వైరస్ సూక్ష్మజీవులు వలన రోగాలు వస్తాయో అటులనే పురుగులలో కూడా వివిధ రకాల వైరస్‌లు సోకి రోగ కారకాలు అవుతాయి. ఈ వైరస్ వ్యాధికి గురైన పురుగు యొక్క లార్వాలు తొలుత తక్కువగా తింటాయి. తరువాత 5 నుండి 6 రోజులలో చనిపోతాయి. చనిపోయే ముందు మొక్కల పైభాగాలకు ప్రాకి తలక్రిందులుగా వేలాడతాయి. ఈ పురుగులు క్రమంగా కుళ్లిపోయి వైరస్‌లను విడుదల చేసి కొత్త లార్వాలలో వ్యాధిని వ్యాప్తిచేస్తాయి.

## వైరస్‌లు ప్రధానంగా మూడు రకాలు

న్యూక్లియో పాలిహైడ్రాసిస్, సైటో ప్లాస్మిక్ వైరస్, న్యూలోసిస్ వైరస్ పత్తిలో శనగపచ్చ పురుగు నివారణకు (హెచ్ఎన్‌పివి) 100 ఎల్.ఐ/ ఎకరాకు, పొగాకు లద్దె పురుగు నివారణకు (ఎస్.ఎన్.పి.వి), 200 ఎల్.ఐ/ ఎకరాకు పిచికారీ చేసుకున్నట్లయితే వీటి ఉధృతిని గణనీయంగా తగ్గించుకోవచ్చు. వేరుశనగ నాశించు ఎర్రగొంగళి పురుగు, ఆముదంలో నామాల పురుగులను కూడా ఈ ఎస్.ఎన్.పి.విలతో నివారించవచ్చు.

**కీటక నాశక నులి పురుగులు :** నులి పురుగుల నివారణలో జీవరసాయనాలు ప్రాముఖ్యత సంతరించుకొన్నాయి. హైటిరోర్బటిస్, స్టినర్నిమా జాతులకు చెందిన నులి పురుగులు హానికారక పురుగులను తగ్గించడంలో క్షమత కలిగి ఉండడం ప్రయోగాత్మకంగా నిరూపణ జరిగింది. ఉదా: వేరు పురుగుల నివారణలో కీటక నాశనలు ప్రధాన పాత్ర వహిస్తాయి.



## తెగుళ్ల నివారణలో జీవరసాయనాలు

శిలీంధ్ర ఆధారిత రసాయనం, ట్రైకోడెర్మావిరిడి ఒక సమర్థవంతమైన జీవరసాయనం. ముఖ్యంగా వివిధ పంటలలో ఎండుకుళ్లు తెగులు, వేరుకుళ్లు తెగులు, నారుకుళ్లు తెగులు, వడలు తెగులు నివారణకు తోడ్పడుతుంది..

ఈ విధంగా పురుగుల ఉధృతిని గమనించుకొని జీవరసాయనాల వాడకంలో ఎంపిక, పాటించవలసిన మెళకువలను గ్రహించి రైతాంగం చీడపురుగుల ద్వారా కలిగే పంట నష్టాన్ని నివారించి అవశేష రహిత పంట ఉత్పత్తులను పొందగలరు.

**డా॥ డి.సుధారాణి, సీనియర్ శాస్త్రవేత్త (కీటక నివారణ విభాగం),** చెరకు పరిశోధన స్థానం, ఉయ్యూరు, కృష్ణాజిల్లా

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**





# పరిపక్వత నిర్ధారణ



పంట కోత అనంతరం కూరగాయల నాణ్యత బాగా ఉండి, ఎక్కువకాలం నిల్వ చేయాలంటే కోతపద్ధతుల ప్రాముఖ్యత చాలా ఉంటుంది. పంట పక్వతను అర్థంచేసుకోవాలి. పంటను కోసేవిధానం మీద కూడా పంట నిల్వసామర్థ్యం, నాణ్యత ఆధారపడి ఉంటుంది. పంటను వాటి సరైన పక్వదశలను సరిగా అర్థం చేసుకోవడం మీద దృష్టి సారిస్తే అధిక మొత్తంలో కూరగాయ ఉత్పత్తులను మార్కెట్లో అమ్ముకోవచ్చు.

తెలుగు రాష్ట్రాల్లో సాగుచేసే కూరగాయల పక్వదశలను ఎలా గుర్తించాలో తెలుసుకుందాం.

**టమాటా**

### 1. అపరిపక్వ ఆకుపచ్చ దశ

ఈ దశలో పండ్లను కేవలం ఫ్రై లేదా వేపుడు చేసుకోవడానికి కోస్తారు. ఈ దశలో విత్తనం పూర్తిగా అభివృద్ధి చెంది ఉండదు. అంతేకాక విత్తనముచుట్టూ జెల్లీలాంటి పదార్థం ఆవరించి ఉంటుంది. ఈ దశలో మనము విత్తనాన్ని చేతితో పట్టుకుంటే అది దొరకదు జారిపోతుంది.

### 2. పక్వ ఆకుపచ్చ దశ

ఈ దశలో పండు ముచ్చ చివరిభాగం లేత ఆకుపచ్చ వర్ణంలో ఉంటుంది. లేత ఆకుపచ్చ వర్ణం నుండి పసుపుతో కూడిన ఆకుపచ్చ వర్ణంలో ఉంటుంది. పండు పూర్తిగా పక్వంచెంది ఉంటుంది. కొమ్మల చివర గోధుమ వర్ణంలో ఏర్పడి ఉంటుంది. ఈ దశలో పండ్లను చాలా దూర ప్రాంతాలకు మార్కెట్‌కు పంపాలి అనుకున్నప్పుడు కోస్తారు. అంతేకాకుండా ఎక్కువ కాలం నిల్వ ఉంచుటకు ఈ దశ చాలామంచిది.

### 3. రంగుమారే దశ (బ్రేకర్దశ)

ఈ దశలో పండ్లను ప్రాంతీయ మార్కెట్‌కు తీసుకు వెళ్లడానికి కోస్తారు. ఈ దశలో పండు చివరిభాగం, ముచ్చ చివరి భాగం ఒకటి బై నాలుగవ వంతు గులాబి వర్ణంలోకి మారుతుంది.

### 4. గులాబీరంగు దశ (పింకుదశ)

ఈ దశలో పండ్లను ప్రాంతీయ మార్కెట్‌కు తీసుకువెళ్లడానికి ఉపయోగిస్తారు. ఈ దశలో చివరి పైభాగం పండు మూడు బై నాలుగు వంతు గులాబీ వర్ణంలోనికి మారును.

### 5. మాగిన గట్టి దశ

ఈ దశలో పండ్లను తినుటకు ప్రాసెసింగ్‌కు, విత్తనాలను సేకరించుటకు వాడుతారు. ఈ దశలో పండ్ల చర్మం గట్టిగా పూర్తిఎరుపు లేదా గులాబీ వర్ణంలో ఉంటుంది.

### 6. బాగామాగిన దశ

ఈ దశలో పండ్లు పూర్తిగా ఎరుపు వర్ణంలో ఉండి మెత్తగా ఉంటాయి. ఈ దశలో పండ్లను విత్తన సేకరణకు మాత్రమే వాడుతారు.

**కూరమిరప లేదా బెంగుళూరు మిరప:** ఈ మిరపను మూడు దశలలో పక్వం చెందినవిగా నిర్ధారించవచ్చు. ఏ ఆకుపచ్చ కూరమిరప రకాలు బాగా పూర్తిగా పక్వంచెందిన ఆకుపచ్చ కాయలను ముందే కోయాలి. ఎరుపు మరియు పసుపు రకాలు పూర్తిగా పక్వత చెందిన కూరమిరప రంగు మారే సమయంలో కోసుకోవాలి. కూరమిరపను

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

కోసేటప్పుడు అది దృఢమైనదిగా ఉండాలి. అంతేగానీ లేతగా మరియు పరిపక్వంగా ఉండరాదు.

**ఉల్లి:** ఉల్లిగడ్డ మొక్క యొక్క కణజాలం మృదువుగా లేదా మెత్తగా మారేటప్పుడు మరియు మొక్క శిఖరభాగం ఎండి, రంగు మారేటప్పుడు కోసుకోవాలి.

**చిలగడదుంప:** దీనిలో ఆకులు పసుపు రంగులోకి మారి, రాలుటకు సిద్ధంగా ఉన్నప్పుడు దుంపలను కోయాలి. దుంపలను కట్ చేసినప్పుడు దాని పైభాగం ముదురు ఆకుపచ్చరంగులోకి మారుతుంది. పూర్తిగా పక్వం చెందిన దుంపలు పాలవంటి తెలుపు వర్ణం కలిగి ఉంటాయి.

**బెండ:** లేత అపరిపక్వ బెండకాయలను మొట్టమొదటిగా కాయ ఏర్పడిన 3వ రోజు నుంచి 5వ రోజున కోయాలి. లేదంటే పూత ఏర్పడిన 3-7 రోజుల తర్వాత కోయటం చేయాలి. బెండకాయలను అవి ప్రకాశవంతమైన ఆకుపచ్చరంగులో తాజాగా, విత్తనాలు చిన్నగా ఉన్నప్పుడే కోసుకోవాలి.

**మునగ:** మునగ కాయలను సరైన పొడవు వ్యాసం వృద్ధిచెంది అందులో పీచు ఎక్కువ ఏర్పడకముందే గుర్తించి కోసుకోవాలి.

**దోస:** దోసను విత్తిన 45 రోజుల తర్వాత కోయాలి. లేత పండ్లను సలాడ్ కొరకు పూత పూసిన 8 - 10 రోజులలోపు కోయాలి.

**సొరకాయ:** కాయలు లేత ఆకుపచ్చ వర్ణంలో 30 - 35 సెం.మీ. పొడవు ఉండి చర్మంపైన లేత నూగులాంటి లేదా కేశాలు కలిగి ఉన్నప్పుడు కోసుకోవాలి.

**కర్బూజ**

(ఏ) కర్బూజ నాటిన 60 - 70 రోజుల తర్వాత కోతకు వస్తుంది. ఫలదీకరణం చెందిన 30 - 40 రోజుల తర్వాత మరియు పిందే కట్టిన 25 - 30 రోజుల తర్వాత కోతకు వస్తుంది

(బి) కర్బూజను వాణిజ్య మార్కెట్ కు హాఫ్ స్లీవ్ దశలో కోయాలి. ఈ దశలో ఒక్క పెడిస్ట్రాల్ మాత్రమే పండుకు అతికి ఉంటుంది ఈ దశలో చక్కెర మరియు సువాసనలు అంతగా వెలువడవు. అదే ఫుల్ స్లీవ్ దశలో అయితే పండు కొంచెం లాగగానే ఊడిపోతుంది. దూర ప్రాంత మార్కెట్ కొరకు అయితే పూర్తిగా మాగకముందే కోసి పంపాల్సి ఉంటుంది. ఇలా చేస్తే పండ్లు పగలకుండా ఉంటాయి. రవాణాలో పండ్లకు ఎటువంటి గాయాలు కాకుండా భద్ర పరచవచ్చు.

**పుచ్చ :** ఏ) ఫలదీకరణము చెందిన 30 - 40 రోజుల తర్వాత పండ్లు వినియోగించుకొనుటకు సిద్ధమవుతాయి. బి) నేలకు తాకిన పండుభాగం మీగడ తెలుపు నుండి పసుపు వర్ణంలోనికి మారుతుంది. సి) పుచ్చ పక్వానికి వచ్చినప్పుడు కాయ మొదట్లో ఉన్న తీగ ఎండిపోతుంది. డి) కాయలు చేతితో తట్టినప్పుడు డొల్లశబ్దము లేదా మెటాలిక్రింగ్ శబ్దం

**డా. వి.రమణ, ప్రిన్సిపాల్, యస్.యస్.పి.జి. ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల, మడకశిర, డా.వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం. ఫోను నంబర్ - 7382633687**

**జొన్న అన్నం**
**జీర్ణం**
**సంపూర్ణం**



# సాగుకు అనువైన వెదురు రకాలు



**1. బాంబుసా తుల్డా :** భారతీయ కలప లేదా బెంగాల్ వెదురుగా ప్రసిద్ధి చెందింది. ఇది ముదురు ఆకుపచ్చ రంగును కలిగి ఉంటుంది.

కల్మ్ పొడవు : 15 -20 మీ.

కల్మ్ వ్యాసం : 5-10 సెం.మీ.

ఇంటర్నోడ్ పొడవు : 40-70 సెం.మీ.

గోడ మందము : 0.8-1.5 సెం.మీ.

దిగుబడి : 30 టన్నులు/ఏడాది/ఎకరానికి

**ఉపయోగం :** ఈ వెదురును కాగితము గుజ్జు పరిశ్రమలో మరియు కణుపుల మధ్య దూరము ఎక్కువగా ఉండటం వలన అగర్‌బత్తులు తయారీ లో విరివిగా ఉపయోగిస్తారు.



**2. బాంబుసా బాల్కూవా :**

కల్మ్ పొడవు : 16-23 మీ

కల్మ్ వ్యాసం : 8-15 సెం.మీ.

ఇంటర్నోడ్ పొడవు : 20-45 సెం.మీ.

గోడ మందము : 1.9-2.5 సెం.మీ.

దిగుబడి : 50 టన్నులు/ఏడాది/ఎకరానికి

**ఉపయోగం :** ఇది చాలా ధృడమైన వెదురు, ఈ మొక్కలో దాదాపు అన్ని భాగాలు ఉపయోగపడతాయి. ఈ మొక్క యొక్క కాండం వంతెనలు, ఫిషింగ్ మరియు వ్యవసాయ పనిముట్లు, నేసిన చాపలు మరియు రిక్షా హుడ్ ఫ్రేమ్‌లు ఏర్పాటులో ఉపయోగపడుతుంది. రెమ్మలు కూరగాయలుగా మరియు ఆకులను మేతగా ఉపయోగించవచ్చు.

**3. డెంద్రోకాలమస్ స్ట్రిక్టస్ :**

కల్మ్ పొడవు : 8-16 మీ.

కల్మ్ వ్యాసం : 2.5-8.0 సెం.మీ.

ఇంటర్నోడ్ పొడవు : 20-30 సెం.మీ.

గోడ మందము : 0.5-2.0 సెం.మీ.

దిగుబడి : 30-35 టన్నులు/ఏడాది/ఎకరానికి

**ఉపయోగం :** ఇంటి నిర్మాణంలో, బుట్టలు, చాపలు, ఫర్నిచర్, సంగీత వాయిద్యాలు, వ్యవసాయ పనిముట్లు, టూల్ హ్యాండిల్స్ మొదలైన వాటి తయారీలో విశ్వవ్యాప్తంగా ఉపయోగించే భారతీయ వెదురు. భారతదేశంలో కాగితం మరియు రేయాన్లకు ముఖ్యమైన ముడి పదార్థం.

**ధృఢమైన శరీరం జొన్న రొట్టెతో సాధ్యం**



**4. బాంబుసా నూటాన్స్ :** 500 నుండి 1500 మీటర్ల ఎత్తులో బాంబుసా న్యూటాన్స్ పెరుగుతాయి. ఇది తేమతో కూడిన కొండ వాలులలో బాగా పెరుగుతుంది. దీనిని మల్లో, మల్లా, ముకియా మరియు బడియా బన్సా అని కూడా అంటారు. ఇది సాధారణంగా ఈశాన్య ప్రాంతాలు, ఒరిస్సా మరియు బెంగాల్లో కూడా కనిపిస్తుంది.

కల్మ్ పొడవు : 15-20 మీ.

కల్మ్ వ్యాసం : 5-10 సెం.మీ.

ఇంటర్నోడ్ పొడవు : 25 - 45 సెం.మీ.

గోడ మందము : 1.0-1.5 సెం.మీ.

దిగుబడి : 30-40 టన్నులు/ఏడాది/ఎకరానికి

**ఉపయోగం :** భవన నిర్మాణం లో వెదురు స్తంభాలు గా, గృహోపకరణాలు, కాగితం తయారీలో, తోటపని మరియు వ్యవసాయ పనిముట్లు తయారికి ఉపయోగపడుతుంది.



### 5. బాంబుసా పాలిమార్ఫా :

కల్మ్ పొడవు : 16-25 మీ.

కల్మ్ వ్యాసం : 8-15 సెం.మీ.

ఇంటర్నోడ్ పొడవు : 40- 60 సెం.మీ.

గోడ మందము : 2.0-2.5 సెం.మీ.

దిగుబడి : 30-40 టన్నులు/ఏడాది/ఎకరానికి

**ఉపయోగం :** నిర్మాణం లో, అగర్బత్తి కర్రలు, గుజ్జు, ఫైబర్ బోర్డులు తయారికి మొదలైన వాటికి ఉపయోగిస్తారు. ల్యాండ్‌స్కేపింగ్‌లో కూడా విరివిగా ఉపయోగించవచ్చు. రెమ్మలు తినదగినవి.




6. మెలోకన్నా బాసిఫెరా

కల్మ్ పొడవు : 10-20 మీ.

కల్మ్ వ్యాసం : 3-7 సెం.మీ.

ఇంటర్నోడ్ పొడవు : 20-25 సెం.మీ.

దిగుబడి : 30 టన్నులు/ఏడాది/ఎకరానికి

**ఉపయోగం :** ఇది ఎక్కువగా అలంకరణ మొక్కగా పెరుగుతుంది. దీనిని బెర్రీ వెదురు అని పిలుస్తారు. ఈ మొక్క దాని దూకుడు పెరుగుదల వలన పెద్ద ప్రదేశాలను ఆక్రమిస్తుంది.

**7. డెండ్రోకాలమస్ జైగాంటియస్ :** దీనిని డ్రాగన్ వెదురు లేదా జెయింట్ వెదురు అని కూడా పిలుస్తారు. భారతదేశంలో దీనిని ఉత్తరాంచల్, పశ్చిమ బెంగాల్, ఈశాన్యంలోని సిక్కిం మరియు దక్షిణ భారతదేశంలోని కేరళ, కర్ణాటక మరియు తమిళనాడులలో సాగుచేస్తున్నారు.

కల్మ్ పొడవు : 24-35 మీ

కల్మ్ వ్యాసం : 20-30 సెం.మీ.

ఇంటర్నోడ్ పొడవు : 35-40 సెం.మీ.

గోడ మందము : 1.8-2.0 సెం.మీ.

దిగుబడి : 50 టన్నులు/ఏడాది/ఎకరానికి

**ఉపయోగం :** కాగితం గుజ్జు పరిశ్రమలో, వివిధ రకాల గృహావసరాలకు, బోట్ మాస్ట్ మరియు భవన నిర్మాణానికీ ఉపయోగిస్తారు.



### 8. థైర్సోస్టాకిస్ ఒలివెరి :

కల్మ్ పొడవు : 15-25 మీ.

కల్మ్ వ్యాసం : 5-7 సెం.మీ.

ఇంటర్నోడ్ పొడవు : 30-40 సెం.మీ.

గోడ మందము : 1.0-1.2 సెం.మీ.

దిగుబడి : 30-40 టన్నులు/ఏడాది/ఎకరానికి

**ఉపయోగం :** నిర్మాణం లో స్తంభాలుగా, ఫర్నిచర్ కోసం ఉపయోగిస్తారు. లేత రెమ్మలు మరియు విత్తనాన్ని కూడా తింటారు. థాయ్లాండ్లో, ఆవిరితో కాల్చిన లేత వెదురు రెమ్మలకు వాణిజ్యపరంగా మంచి గిరాకీ ఉన్నది.

డా. డి. నాగార్జున, సీనియర్ శాస్త్రవేత్త , డా. ఎ. దేవి ప్రియ, రీసెర్చ్ అసోసియేట్, వ్యవసాయ పరిశోధన స్థానం, కావలి. (7660096670)





# పోషకాల పవర్ హౌస్ వంకాయ

కూరగాయలు ముఖ్యమైన ఫైటోకెమికల్స్‌తో పాటు వివిధ ఖనిజాలు, విటమిన్లు, డైటరీ ఫైబర్‌లను సరఫరా చేస్తాయి. అవి మన సమతుల్య ఆహారం, పోషణలో ప్రధానపాత్ర వహిస్తాయి. వంకాయ ఫైటోకెమికల్ ఆస్పార్టిక్ యాసిడ్, ట్రోపేన్, ఫ్లేవనాయిడ్లు అనే ముఖ్యమైన సమ్మేళనాలను కలిగి ఉంటుంది. అంతేకాక, లానోస్టెరాల్, గ్రామిస్టెరాల్, స్టెరాయిడ్ ఆల్కలాయిడ్స్, గ్లైకోఅల్కలాయిడ్స్, హిస్టిడిన్, ఆక్సాలిక్ యాసిడ్ వంటి పోషకాలు కూడా కలిగి ఉంటుంది. ఈ సమ్మేళనాలు వివిధ వ్యాధుల నివారణలో ఉపయోగపడతాయి.

దీనిలో తక్కువ కేలరీలతో పాటు ఎక్కువ తేమశాతం కలిగి ఉంటుంది. అంతేకాకుండా వివిధ ఖనిజాలు ఎక్కువ శాతం ఉండడం వలన ఆరోగ్యానికి మేలుచేస్తుంది. అధిక ఫినాలిక్ కంటెంట్‌లను కూడా కలిగి ఉంటుంది. వంకాయ ఏడాది పొడవునా మార్కెట్‌లో లభిస్తుంది. వివిధ ఆకారాలలో అనగా పొడవుగా, గుండ్రంగా లభిస్తాయి. ఈ వంకాయ తక్కువ ఖర్చుతో ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించే మొదటి పది కూరగాయల్లో మొదటిస్థానంలో ఉంటుంది.

వంకాయలు పుష్కలమైన పోషకాల యొక్క గొప్ప మూలం. వాటి పరిమాణాలు అన్నీ ప్రధానంగా శరీర పెరుగుదలకు, రక్షణకు ఉపయోగపడతాయి. వంకాయలలో పూర్తి పరిమాణంలో ఖనిజాలు, విటమిన్లు, పోషక పీచు, ప్రొటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు, స్కావెంజింగ్ కలిగి ఉన్న కొన్ని ఫైలో-కెమికల్స్‌తో, శరీరంలో నిర్వహించే కార్యకలాపాలు అనేక శోషణకు ఉపయోగపడుతుంది.

### ఆరోగ్య ప్రయోజనాలు

### 1. కెరోటినాయిడ్స్

- ఇవి వ్యాధి ప్రమాదాన్ని తగ్గించి ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ముఖ్యంగా కొన్ని రకాల క్యాన్సర్లు, కంటి జబ్బులు తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. కెరోటినాయిడ్లు శరీరం ద్వారా సంశ్లేషణ చేయబడవు కాబట్టి, అవి ఆహారంలో తీసుకోవాలి. విటమిన్-ఎ లోపం ప్రధాన పోషకాహార సమస్యలలో ఒకటి. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువగా పాఠశాల వయస్సు గల పిల్లలకు వస్తుంది. కెరోటినాయిడ్ అధికంగా ఉండే వంకాయ ఈ సమస్యను తగ్గించడంలో ఉపయోగపడుతుంది.
- అదనంగా వంకాయలో ఉండే **ఫైటోన్యూట్రియెంట్లు** కణత్వచాలను రక్షిస్తుంది. జ్ఞాపకశక్తి పనితీరును పెంచుతుంది.
- వంకాయలు **మెగ్నీషియం, మాంగనీస్** యొక్క గొప్ప మూలం. ఎముకల ఆరోగ్యానికి ముఖ్యమైన **పొటాషియం,** ఇనుము వంకాయలో అధికంగా లభిస్తాయి.

### 2. యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి

- వంకాయలు విటమిన్లు, మినరల్స్ వంటి అనేక పోషకాల యొక్క పవర్‌హౌస్‌లు మాత్రమే కాదు, అధిక మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్‌లను కూడా కలిగి ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే ఏదైనా నష్టం నుండి శరీరాన్ని కాపాడతాయి. ఈ యాంటీ ఆక్సిడెంట్లు గల ఆహారాన్ని తీసుకుంటే, గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

వ్యాధుల నుండి మనం కాపాడుకోవచ్చు.

**4. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.**

- ➢ రోజూ వంకాయలను తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు.
- ➢ ఫైబర్ శరీరంలోని చక్కెరను జీర్ణం, శోషణ రేటును తగ్గిస్తుంది.

**5. బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది**

- ➢ వంకాయలో అధిక ఫైబర్ కంటెంట్ ఉంటుంది. తక్కువ కేలరీలను కలిగి ఉంటుంది. ఇది ఏదైనా ఆరోగ్యకరమైన ఆహారంలో తప్పనిసరిగా జోడించబడుతుంది. అధిక ఫైబర్ కంటెంట్‌తో, వంకాయ జీర్ణవ్యవస్థ ద్వారా నెమ్మదిగా కదులుతుంది, మరింత సంతృప్తికరంగా చేస్తుంది.

**6. ఎముకల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.**

- ➢ వంకాయ యొక్క ప్రత్యేకమైన రంగు చూడటానికి అందంగా ఉండటం కంటే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ రంగును సృష్టించే ఆంథోసైయిన్లు, బలమైన ఎముకల నిర్మాణానికి, నిర్వహణకు ఉపయోగపడుతుంది. అదనంగా వంకాయలలో కనిపించే ఇనుము, కాల్షియం మొత్తం ఎముక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, సంరక్షించడంలో కీలకపాత్ర పోషిస్తుంది.
- ➢ అలాగే వంకాయల చర్మంలో ఆంథోసియన్లు ఉంటాయి.

**రాగి జావ త్రాగండి..**
**ఎముకల ఆరోగ్యం పొందండి.**



## 100 గ్రాముల వంకాయలో పోషక విలువలు

| పోషకాలు | పోషక విలువలు |
|---|---|
| శక్తి (K.J) | 106 |
| ప్రొటీన్ (g) | 1.48 |
| కొవ్వు (g) | 0.32 |
| ఫైబర్ (g) | 3.98 |
| కార్బోహైడ్రేట్ (g) | 3.52 |
| విటమిన్ బి1 (mg) | 0.06 |
| విటమిన్ బి2 (mg) | 0.11 |
| విటమిన్ బి3 (mg) | 0.53 |
| విటమిన్ బి5 (mg) | 0.31 |
| విటమిన్ బి6 (mg) | 0.07 |
| విటమిన్ బి7 (mg) | 1.76 |
| విటమిన్ బి9 ((μg)) | 33.93 |
| విటమిన్ సి (mg) | 2.09 |
| కెరోటినాయిడ్స్ (μg) | 309 |
| విటమిన్ డి2 (μg) | 1.04 |
| ఇనుము (mg) | 0.37 |
| జింక్ (mg) | 0.21 |
| పొటాషియం (mg) | 247 |
| సోడియం (mg) | 3.55 |
| కాల్షియం (mg) | 16.59 |
| మెగ్నీషియం (mg) | 21 |
| ఫాస్పరస్ (mg) | 32.56 |
| కాపర్ (mg) | 0.11 |

(మూలం: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రీషన్, హైదరాబాద్)

డా.టి.కమలజ, ఎన్.సుష్మ, అఖిల భారత సమన్వయ పరిశోధనా పథకం, గృహ విజ్ఞాన విభాగం, రాజేంద్రనగర్, హైదరాబాద్.

"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."





# శీతాకాలంలో పట్టుపురుగుల పెంపకం

వర్ష ఋతువు ముగిసినది, శరదృతువు ప్రవేశించినది. ఈ ఋతువులో ఉష్ణోగ్రతలలో మార్పులు సంభవిస్తాయి, అధిక శీతల గాలులు వీస్తాయి. అధిక శీతల గాలులు, రాత్రి అల్ప ఉష్ణోగ్రతలు నమోదు అవుతాయి. పట్టు పురుగుల పెంపకంలో ఉష్ణోగ్రత పట్టుపురుగుల పెరుగుదల, పట్టుగూళ్ళ నాణ్యత పైన తీవ్ర ప్రభావాన్ని చూపుతాయి. దీనివలన పట్టు రైతులు ఒడిదుడుకులు ఎదుర్కొనవలసి ఉంటుంది. కనుక పట్టు రైతులు అందరూ కొద్దిపాటి జాగ్రతలు, మెళుకువలు పాటించిన ఎడల శీతాకాలంలో కాలంలో కూడా మంచి నాణ్యమైన పట్టు గూళ్ళను ఉత్పత్తి చేసి అధిక ఆదాయాన్ని పొందవచ్చును.

### పట్టుపురుగుల పెంపకములో ఉష్ణోగ్రత ప్రభావం

1. అల్ప ఉష్ణోగ్రతల వలన పట్టుపురుగుల జీవన క్రియలు నెమ్మదిగా జరుగుతాయి.
2. పట్టు పురుగుల పెరుగుదల నెమ్మదిగా జరుగుతుంది. చురుకుగా ఉండవు.
3. పట్టుపురుగుల లార్వా దశల కాలపరిమితి పెరుగుతుంది.
4. జీవిత కాలమూ పెరగటం వలన మేత, సమయం వృధా అవుతుంది.
5. అవకాశ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువ. ముఖ్యంగా బాక్టీరియల్ ఫ్లచరి.
6. అధిక తేమ పట్టు గూళ్ళ నాణ్యతను తగ్గిస్తుంది.
7. అధిక తేమ వాతావరణ పరిస్థితులలో ఏర్పడిన పట్టుగూళ్ళను నాణ్యమైన పట్టు దారాన్ని ఉత్పత్తి చేయలేవు.
8. $24^{O}C$ కన్న ఉష్ణోగ్రత తగ్గినప్పుడు గూళ్ల అల్లటం ఆలస్యం అవుతుంది. అంతేకాకుండా పట్టు గూళ్ళ రంగు, ఆకారం, దెబ్బతింటుంది.

### తీసుకోవలసిన జాగ్రతలు

1. ఈ కాలంలో పగటి సమయం తక్కువ, రాత్రి సమయం ఎక్కువ కనుక షెడ్‌లో 18 గంటలు వెలుతురు సరిపడేలా చూసుకోవాలి. 6 గంటలు మసక చీకటి ఉండేలా చూడాలి.







2. షెడ్ లోపల ఎలక్ట్రికల్ హీటర్లు లేదా బొగ్గు కుంపట్లు పెట్టి సరిపడా ఉష్ణోగ్రతను అందించాలి. హీటర్లు షెడ్‌లో అన్నివైపులా సమంగా ఉండేలా చూడాలి.
3. మేత వృథా కాకుండా కొద్ది కొద్దిగా ఎక్కువసార్లు ఇవ్వాలి.
4. ఉదయ కాలంలో మల్బరీ మొక్కల పైన అధిక మంచు ఉంటుంది కనుక మొక్కలను బాగా విదిల్చి ఆహారంగా అందించాలి.
5. కాంతి మరియు ఉష్ణోగ్రత షెడ్‌లో అన్ని వైపులా సమానంగా ఉండేలా జాగ్రతలు వహించాలి.

## పట్టు పురుగులకు అందించవలసిన యుక్తతమ ఉష్ణోగ్రత మరియు తేమ శాతం

| క్రమ సంఖ్య | లార్వా దశ | యుక్తతమ ఉష్ణోగ్రత | యుక్తతమ తేమశాతం |
|---|---|---|---|
| 1 | I | $26^0 - 28^0$ | 85% RH |
| 2 | II | $26^0 - 28^0$ | 85% RH |
| 3 | III | $24^0 - 26^0$ | 80% RH |
| 4 | IV | $24^0 - 25^0$ | 75% RH |
| 5 | V | $23^0 - 24^0$ | 70% RH |



## చేయకూడనివి

1. కిటికీలు మూసి ఉంచకూడదు, మూసి ఉండటం వలన షెడ్‌లో కార్బన్ డైఆక్సైడ్ గాఢత పెరుగుతుంది.
2. బొగ్గు కుంపట్లు పెట్టునప్పుడు పొగ రానటువంటి వాటిని మాత్రమే షెడ్‌లో పెట్టాలి. పొగతో కూడిన బొగ్గు కుంపట్లు పెట్టునప్పుడు షెడ్‌లో కార్బన్ మోనాక్సైడ్ పెరిగి షెడ్‌లో పట్టుపురుగులు చనిపోతాయి.
3. అధిక మంచుతో కూడిన మల్బరీ మొక్కలను మేతగా ఇవ్వకూడదు.

అర్జున్‌రావు పలుకూరి,
పట్టుపరిశ్రమశాఖ అధికారి, పట్టు పరిశ్రమ కమిషనర్ కార్యాలయం, గుంటూరు.

చిరు ధాన్యాలతో ఆహారం.. మన ఆరోగ్యానికి సోపానం



"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# సుగంధ ద్రవ్యం పుదీన



పంటలలో సువాసన కోసం సుగంధద్రవ్యంగాను, వివిధ పచ్చళ్ళ తయారీలోను, సలాడ్‌గాను వాడే పుదీనా 'లాబియేటి' కుటుంబానికి చెందిన మొక్క. పుదీనా ఆకుల కాండం నుండి తీసే నూనెను 'మెంథాల్' అంటారు. ఈ మెంథాల్‌ను వివిధ రకాల ఔషధాల తయారీలోను, టూత్‌పేస్టుల తయారీలోను విరివిగా వాడుతున్నారు. ఈ ఆకులలో 'కార్వోన్' అనే సుగంధ పదార్థం ఎక్కువగా వుండి, సువాసనను, ప్రత్యేకమైన రుచిని కలిగిస్తుంది.

**వాతావరణము :** పుదీనా సాగుకు సమశీతోష్ణ, ఉష్ణ ప్రాంతాలు అనువైనవి. ఉష్ణోగ్రత 20-25$^0$C సాగుకు అనుకూలము.

**నేలలు :** అధిక సేంద్రియ పదార్థం కలిగిన సారవంతమైన తేలికపాటి ఇసుక నేలల నుండి మురుగు నీరు పోయే వసతి గల ఒండ్రు నేలలు అనుకూలము. నీరు నిలిచే నల్లరేగడి నేలలు పుదీనా సాగుకు పనికిరావు.

**విత్తనశుద్ధి :** పుదీనాను 'కాండం ముక్కలు' ద్వారా ప్రవర్థనం చేసి నాటుకొని సాగు చేసుకోవచ్చు. నాటుకొనే ముందు కాండం ముక్కలను 'కార్బండజిమ్ 1 గ్రా. నీటికి లేదా కాప్టాన్ 3 గ్రా. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./ లీ. నీటికి కలిపిన ద్రావణంలో పది నిముషాలు ముంచి నాటుకోవడం వలన వేరుకుళ్ళును అరికట్టవచ్చును. ఈ విధముగా వేరుతో గల కాండం ముక్కలు 4-5 సెం.మీ పొడవుతో 2-3 కణుపులు కలిగి ముక్కలను ఎన్నుకోవాలి.

**చిరుధాన్యాల్లో ఉండు పోషకాల మెండు**



"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"

**నాటేపద్ధతి :** ఈ విధముగా తయారుచేసిన కాండం ముక్కలను వరుసల మధ్య 30 లేదా 45 సెం.మీ దూరం వరుసలో రెండు మొక్కల మధ్య 10 సెం.మీ. దూరం ఉండేటట్లు ఒక కణుపు తప్పనిసరిగా భూమిలో ఉండేటట్లు నాటుకోవాలి.

**నాటే సమయం :** ఆకుకూర కోసం సంవత్సరం పొడవునా నాటుకోవచ్చు.

**ఎరువులు :** ఆఖరి దుక్కిలో ఎకరాకు 4-5 టన్నుల పశువుల ఎరువు, 20 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ నిచ్చే ఎరువులను వేసుకోవాలి.

**నీటి యాజమాన్యం :** నేల స్వభావాన్ని బట్టి శీతాకాలంలో 8-12 రోజులు, వేసవిలో 3-4 రోజులకొకసారి నీరు పారించాలి.

**అంతర కృషి :** నాటిన 25, 50 రోజులకు కలుపు తీయాలి. 50 రోజుల తరువాత మొక్కల పెరుగుదల ఎక్కువగా వుండి కలుపు తీయడం కష్టమవుతుంది. మొదటి కోత తరువాత మళ్ళీ ఒకసారి కలుపు తీయాలి.

**సస్యరక్షణ :** ఆకుకూర కోసం సాగు చేస్తున్నప్పుడు వీలైనంత వరకు ఎలాంటి క్రిమిసంహారక మందులు వాడకపోవడం మంచిది. వేప సంబంధిత క్రిమి సంహారక మందులను వాడటం శ్రేయస్కరము. తప్పనిసరి అయితే ఆకుతినే పురుగు నివారణకు మలాథియాన్ 2 మి.లీ. లేదా నువాన్ 2 మి.లీ. / లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకొని తగ్గించవచ్చును.

తెగుళ్ళ నివారణకు పంటమార్పిడి చేయడం ద్వారా నేల ద్వారా ఆశించే కాండం కుళ్ళును అరికట్టుకోవచ్చును. పుదీనాను మొక్కజొన్న, చిరుధాన్యపు, వరి వంటి వాటితో పంటమార్పిడి చేసుకోవచ్చు.

ఆకుమాడు తెగులు నివారణకు 'కాపర్ ఆక్సీ క్లోరైడ్'ను 3 గ్రా/లీ. నీటికి కలిపి పిచికారి చేయాలి.

వేసవిలో ఆశించే ఎండుతెగులు నివారణకు మాగిన పశువుల ఎరువు 90 కిలోలకు, 2 కిలోల ట్రైకోడెర్మా విరిడి మరియు 10 కిలోల వేపపిండి కలిపి, నీళ్ళు చల్లి వారం రోజులు మాగనిచ్చిన తరువాత ఆఖరి దుక్కిలో వేసి, ఈ తెగులును అరికట్టవచ్చును.

**కోత, దిగుబడి :** నాటిన మూడు నెలలకు మొదటి కోత వస్తుంది. మొదటి కోతలో మొక్కల మొదళ్ళను నాలుగైదు సెం.మీ. వదిలిపెట్టి కోయాలి. రెండోకోత నెల తరువాత భూమికి దగ్గరగా కోయాలి. ఈ విధముగా రెండు కోతలలో దిగుబడి ఎకరాకు 10-12 టన్నులు వస్తుంది.


డా. కె. వెంకట సుబ్బయ్య
డా. కె. వెంకట సతీష్
డా. యం. రాఘవేంద్ర రెడ్డి
జి. శాంతిరాజు
డా. టి. విజయనిర్మల
డా. వి. దీప్తి
డా. ఎ. దేవీ వరప్రసాద్ రెడ్డి
డా. సిహెచ్.ఎస్. కిరణ్‌కుమార్
ఎ. కరుణశ్రీ
వెంకటరామన్నగూడెం


"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."

# మిరపలో పూత, పిందె నిలవాలంటే



సాధారణంగా మిరపలో నారు నాటిన 50 -60 రోజుల తర్వాత పూత రాలడం ప్రారంభమవుతుంది. మిరపలో పూత రావడం అనేది ఒక సహజమయిన ప్రక్రియ. 30-40 శాతం పూత మాత్రమే కాయలుగా మారతాయి. కొన్నిసార్లు అధికంగా పూత, కాయ గణనీయంగా తగ్గడం గమనించవచ్చు .

★ ప్రతికూల వాతావరణ పరిస్థితులు అనగా ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు ప్రధాన కారణంగా చెప్పవచ్చును. సాధారణంగా మిరప పంటకు 25 నుండి 30 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉష్ణోగ్రత పూత, పిందె పెరుగుదలకు అనుకూలం. పగటి ఉష్ణో గ్రతలు 40 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు పెరగడం లేదా రాత్రి ఉష్ణోగ్రత 10 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు తగ్గడం వల్ల పూత రాలడం పెరుగు తుంది.

★ తేమ ఎక్కువయినా ,ఆకాశం మేఘావృతమయినా పూత రాలుతూ, నీరు ఎక్కువయితే పూత రాలిపోయి దిగుబడి తగ్గిపోతుంది. తెగుళ్లు ఎక్కువగాఆశిస్తాయి. బెట్ట పరిస్థితుల్లో కూడా పూత రాలిపోయి కొత్త రెమ్మలు ఏర్పడవు.

★ మొక్కలను అధిక సాంద్రతతో నాటుకోవడం వల్ల గాలి ప్రసరణ సరిగా జరగక పూత రాలిపోతుంది.

★ నత్రజని సంబంధిత ఎరువులను అధిక మోతాదులో వినియోగించడం, సూక్ష్మ పోషకాల లోపాలు కూడా పూత రాలుటకు కారణాలు.

★ సాధారణంగా ఇథిలిన్ అనే హార్మోన్ వల్ల మొక్కలో పూత రాలడం జరుగుతుంది.

## పూత రాలకుండా నివారణ చర్యలు

★ నత్రజని సంబంధిత ఎరువులను సిఫారసు చేసిన మోతాదులో వాడుకోవాలి.

★ సూక్ష్మ పోషకాల మిశ్రమాన్ని 5 గ్రాములు లీటరు నీటికి పూత , పిందె దశలో బోరాక్సిన్ 1-1.5 గ్రాముల లీటరు నీటికి కాల్షియం నైట్రేట్ 5 గ్రాములు లీటరు నీటికి కలిపి పూత సమయం లో 20 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చెయ్యాలి.

★ పెరుగుదల హార్మోన్ అయిన నాఫ్తలిన్ అసిటిక్ ఆసిడ్ (NAA 20ppm) దీనినే ప్లానోఫిక్స్ అని కూడా అంటారు. దీనిని 1 మిలీ, 4-5 లీటర్ల నీటికి కలిపి నారు నాటిన తరువాత 40 రోజులకు ఒకసారి , 60 రోజులకి ఒకసారి పిచికారీ చెయ్యాలి.

★ సాధారణంగా మిరప నారును వరుస, వరుసకి మధ్య 33 ఇంచుల దూరం, మొక్క మొక్కకి మధ్య ఒక అడుగు దూరం ఉండేలా నాటుకోవాలి.

★ మిరపకు నీరు కట్టడంలో మెళకువలు అవసరం పైరుకి ఇవ్వాల్సిన తడుల సంఖ్య, తడుల వ్యవధి, నేలను బట్టి మిరపను పెంచు కాలాన్ని బట్టి వాతావరణ పరిస్థితిని బట్టి మారుతుంది. తేలిక నేలల్లో 10-15 రోజుల వ్యవధిలో తడి పెట్టాల్సి వుంటుంది.

★ రసాన్ని పీల్చే పురుగులు తాకిడి ఎక్కువగా వున్నప్పుడు వివిధ రకాలుగా పని చేసే పురుగు మందులను సిఫార్సు మేరకు మార్చి మార్చి వినియోగించుకోవాలి.

డా. ఎ. రాధిక రమ్య, డా. సి. వెంకటరమణ, డా. జె. ఫణికుమార్, టి. విజయలక్ష్మి, డా. కె. శిరీష, డా. ఆర్. నాగలక్ష్మి,
డా. ఎ. రజని, డా. వై. కావ్య, డా. బి. ధనూజ ప్రియ, డా. కె. గిరిధర్, లాం, గుంటూరు



# సమీకృత రైతు సమాచార కేంద్రం టోల్ ఫ్రీ నంబరు 155251 కు రైతుల ప్రశ్నలు - సమాధానాలు

## వ్యవసాయ పంటలు

1) రైతు పేరు: సంధ్యా రాణి, గ్రామం: చింతలపాడు, మండలం: కొయ్యూరు, జిల్లా: అల్లూరి సీతారామరాజు, ఫోన్ నెంబర్: 6303799544.

**ప్ర: మినుములో ఆకుల అడుగు భాగంలో రసం పీల్చే పురుగులు ఆశించినవి. నివారణ తెలపండి?**

జ: మినుములో పేనుబంక నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఇమిడాక్లోరోప్రిడ్ ఏ 0.3 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

2) రైతు పేరు: వెంకటనారాయణ రెడ్డి, గ్రామం: పులివెందుల, మండలం: పులివెందుల, జిల్లా: వై.యస్.ఆర్, ఫోన్ నెంబర్: 9502605789.

**ప్ర: కుసుమ పంటలో పురుగులు ఆకులను తింటున్నాయి. నివారణ తెలపండి?**

జ: కుసుమ పంటలో ఆకు తినే పురుగు నివారణకు క్వినాల్ ఫాస్ @ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ @ 2.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ @ 1.6 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి 7-10 రోజుల వ్యవధితో 3-4 సార్లు పిచికారి చేసుకోవాలి.

3) రైతు పేరు: నాగేశ్వరశర్మ, గ్రామం: నాయుడువలస, మండలం: రామభద్రపురం, జిల్లా: విజయనగరం, ఫోన్ నెంబర్: 9110544153.

**ప్ర: మొక్కజొన్నలో కణుపుల మధ్యభాగం మెత్తబడి, ఆకులు ఎండిపోతున్నాయి. నివారణ తెలపండి?**

జ: మొక్కజొన్నలో బాక్టీరియా కాండంకుళ్ళు తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రా. + స్ట్రెప్టోసైక్లిన్ @ 0.1 గ్రా.ను లీటరు నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలి.

4) రైతు పేరు: నరేష్, గ్రామం: కొండాపురం, మండలం: బుక్కరాయ సముద్రం, జిల్లా: అనంతపురం, ఫోన్ నెంబర్: 9676769767.

**ప్ర: కంది పంటలో మొక్కలు చిన్న చిన్న ఆకులతో ఉండి, పూత లేదు. నివారణ తెలపండి?**

జ: కంది పంటలో వెర్రి తెగులును వ్యాప్తి చేసే నల్లి నివారణకు డైకోఫాల్ @ 5 మి.లీ. లేదా నీటిలో కరిగే గంధకం @ 5 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి వారం రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేసుకోవాలి.

5) రైతు పేరు: ప్రశాంత్, గ్రామం: సిద్దరామపురం, మండలం: బొమ్మనహాళ్, జిల్లా: అనంతపురం, ఫోన్ నెంబర్: 6300327671.

ప్ర : జొన్నలో ఆకుల అడుగుభాగంలో తెల్లదోమలు ఆశించినవి. నివారణ తెలపండి?

జ : జొన్నలో తెల్లదోమ నివారణకు ఎసిఫేట్ @ 1.5 గ్రా.ను లీటరు నీటిలో కలిపి వారంరోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేసుకోవాలి. పసుపురంగు జిగురు అట్టలు ఎకరానికి 20 చొప్పున అమర్చుకోవాలి.

6) రైతు పేరు: నాగేశ్వరరావు, గ్రామం: నంబూరు, మండలం: పెదకాకాని, జిల్లా: గుంటూరు, ఫోన్ నెంబర్: 7306902772.

**ప్ర: వరిలో మానిపండు తెగులు ఆశించినది. నివారణ తెలపండి?**

జ: వరిలో మానిపండు తెగులు నివారణకు కార్బండజిం @ 1 గ్రా. లేదా ప్రోపికోనజోల్ @ 1 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి 2 సార్లు పిచికారి చేసుకోవాలి.

7) రైతు పేరు: కె. చిన్నబ్బాయి, గ్రామం: కోడూరు, మండలం: పెండ్లిమర్రి, జిల్లా: వై.యస్.ఆర్ కడప, ఫోన్ నెంబర్: 8897001301.

**ప్ర: నువ్వుల పంట వేయాలని అనుకుంటున్నాను. మేలైన రకాలు, విత్తే కాలం, మోతాదు తెలపండి?**

జ: నువ్వులలో ఎలమంచిలి-11, ఎలమంచిలి-17, ఎలమంచిలి - 66, మాధవి వంటివి మేలైన రకాలు. రబీ లేదా వేసవిలో డిసెంబర్ 15 నుంచి జనవరి 31 వరకు విత్తుకోవచ్చును. ఎకరాకు 2 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తనానికి సమపాళ్ళల్లో ఇసుక కలిపి గొర్రుతో వరుసలలో

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056152 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

విత్తుకోవచ్చు.

8) రైతు పేరు: యద్దనపూడి బాలకృష్ణ , గ్రామం: యెనికపాడు, మండలం: సంతనూతలపాడు, జిల్లా: ప్రకాశం, ఫోన్ నెంబర్: 9849852939.

**ప్ర: బొబ్బర్లు పంటలో ఆకు తినే పురుగులు ఆశించినవి. నివారణ తెలపండి?**

జ: బొబ్బర్లులో ఆకు తినే పురుగు నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ @ 0.4 గ్రా. లేదా నోవాల్యురాన్ @ 1 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి 7-10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేసుకోవాలి.

9) రైతు పేరు: రాకేష్ రెడ్డి, గ్రామం: గురజాల, మండలం: సింహాద్రిపురం, జిల్లా: వై.యస్.ఆర్ కడప, ఫోన్ నెంబర్: 8179430860.

**ప్ర: వేరుశనగలో ఆకుల అడుగుభాగంలో పేనుబంక ఆశించినవి. నివారణ చెప్పండి?**

జ: వేరుశనగలో పేనుబంక నివారణకు డైమిథోయేట్ @ 2 మి.లీ లేదా ఇమిడాక్లోరోప్రిడ్ @ 0.3 మి.లీ. లేదా థయోక్లోరోప్రిడ్ @ 0.25 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి 7 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేసుకోవాలి.

## ఉద్యానశాఖ

1) రైతుపేరు: మురళీకృష్ణ, గ్రామం: బసవరాజు కండ్రిక, మండలం: పెద్దపంజాని, జిల్లా: చిత్తూరు, ఫోన్ నెంబర్: 9000930669.

**ప్ర: మామిడి ఏ సమయంలో నాటుకోవచ్చు, నాటేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు చెప్పండి?**

జ: మామిడిలో అంటుమొక్కలు నాటుటకు జులై-జనవరి నెలలు అనుకూలం. గుంతల పరిమాణం 1×1×1 మీ. ఉండాలి. 100 కిలోల పశువుల ఎరువు, 2 కిలోల సింగల్ సూపర్ ఫాస్ఫేట్‌ను ప్రతి గుంతలో వేసి పూడ్చి తడపాలి. అంటు మొక్కను ప్యాకెట్లలో ఉన్న మట్టితో సహా తీసి వేర్లు కదలకుండా, అంటుకట్టిన భాగం భూమికి తగలకుండా ఉండేట్టుగా గుంత మధ్యలో నాటి, ఊతం ఇవ్వాలి. తేలికగా నీటిని అందించి పాదులలో సరిపడా తేమ ఉండేటట్లుగా చూసుకోవాలి. గుంతకు గుంతకు దూరం అలాగే వరసకు వరసకు దూరం 7-10×7-10 మీ. దూరం పాటించవచ్చు.

2) రైతు పేరు: పొలినేని రమేష్, గ్రామం: ఓబులపురం, మండలం: నాగులుప్పలపాడు, జిల్లా: ప్రకాశం, ఫోన్ నెంబర్: 7095404901.

**ప్ర: మునగలో కాయలను పురుగు తింటుంది. నివారణ తెలపండి?**

జ: మునగలో కాయఈగ నివారణకు ప్రోఫినోఫాస్ @ 2 మి.లీ లేదా స్పైనోసాడ్ @ 0.3 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి 2-3 సార్లు పిచికారి చేసుకోవాలి. మిథైల్ యూజినాల్ ఎరలు ఎకరానికి 5 చొప్పున అమర్చుకోవాలి.

3) రైతు పేరు: శ్రీనివాసరావు, గ్రామం: గొటివాడ అగ్రహారం, మండలం: మాడుగుల, జిల్లా: విశాఖపట్నం, ఫోన్ నెం: 9704775136.

**ప్ర: జామ కాయలపై బొడిపెలు ఏర్పడుతున్నాయి. నివారణ తెలపండి?**

జ: జామ కాయలపై బొడిపెల నివారణకు క్లోరిపైరిఫాస్ @ 2.5 మి.లీ.ను లీటరు నీటిలో కలుపుకొని వారం వ్యవధితో 2 సార్లు పిచికారి చేసుకోవాలి.

4) రైతు పేరు: వాకాడ దేవుడు, గ్రామం: కె.సంతపాలెం, మండలం: కె.కోటపాడు, జిల్లా: అనకాపల్లి, ఫోన్ నెం: 6304739842.

**ప్ర: దొండలో ఆకులు చాలా చిన్నవిగా కుంచించుకుపోయి ఉన్నాయి. నివారణ తెలపండి ?**

జ: దొండలో పేనుబంక ద్వారా వ్యాప్తిచెందే వెర్రితెగులు నివారణకు అజాడిరక్టిన్ (1500 పి.పి.ఎం.) @ 5 మి.లి. మరియు డైమిథోయేట్ @ 2 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

5) రైతుపేరు: గంగరాజు, గ్రామం: జి.కొత్తపల్లి, మండలం: ద్వారక తిరుమల, జిల్లా: ఏలూరు, ఫోన్ నెం: 9177821649.

**ప్ర: కొబ్బరిలో పూత రాలిపోతోంది. నివారణకు ఏమి చేయాలి?**

జ: కొబ్బరిలో పూతరాలుట నివారణకు ఒక్కో చెట్టుకు 300 గ్రా.ల మ్యూరేట్ ఆఫ్ పోటాష్ మరియు 100 గ్రా.ల బోరాన్‌ను పాదులలో వేసి నీరుపెట్టాలి.

6) రైతు పేరు: రమణయ్య, గ్రామం: కొత్త బనకచర్ల, మండలం: పాములపాడు, జిల్లా: నంద్యాల, ఫోన్ నెం: 9652405819.

**ప్ర: ఉల్లి పంటకు విత్తన మోతాదు తెలుపగలరు?**

జ: ఎకరానికి 3-4 కిలోల ఉల్లి విత్తనాన్ని 200-250 చ.మీ.ల నారుమడిలో పెంచిన నారు సరిపోతుంది. నేరుగా సీడ్ డ్రిల్లర్ ద్వారా విత్తడానికి ఎకరానికి 6-8 కిలోల విత్తనం అవసరం. కిలో విత్తనానికి 3 గ్రా. కాప్టాన్ లేదా థైరామ్‌తో విత్తన శుద్ధిచేయాలి.

# సమీకృత రైతు సమాచార కేంద్ర వాట్సప్ నెంబర్లకు వచ్చిన రైతుల సందేహాలు - సమాధానాలు

83310 56028
83310 56149
83310 56150
83310 56152
83310 56153
83310 56154



1 రైతు పేరు: డి. చిన్నయ్య, గ్రామం: సింగరపల్లె, మండలం: బెస్తవారిపేట, జిల్లా: ప్రకాశం, ఫోన్ నెంబర్: 8096898131.

**ప్ర. మిరపలో కాయతినే పురుగులు ఆశించినవి. నివారణ తెలపండి?**

జ: మిరపలో కాయతినే పురుగు నివారణకు థయోడికార్బ్ @ 1.5 గ్రా. లేదా నోవల్యూరాన్ @ 1 మి.లీ. లేదా క్లోరోఫిన్ ఫైర్ @ 2 మి.లీ. లేదా ఇమామెక్టిన్ బెంజాయేట్ @ 0.5 గ్రా. లేదా డైఫ్లూబెంజుయురాన్ @ 1 మి.లీ.ను లీటరు నీటిలో కలుపుకొని 7-10 రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేసుకోవాలి.



2. రైతు పేరు: మాణిక రాజశేఖర్, గ్రామం: గోశానిపల్లె, మండలం: డోన్, జిల్లా: నంద్యాల, ఫోన్ నెంబర్: 8074096168

**ప్ర. దానిమ్మలో ఆకుల అడుగు భాగాన తామర పురుగులు ఆశించినవి. నివారణ తెలపండి?**

జ: దానిమ్మలో తామర పురుగు నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా డైమిథోయేట్ 2 మి.లీ.ను లీటరు నీటిలో కలుపుకొని వారం రోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేసుకోవాలి. నీలిరంగు జిగురు అట్టలు ఎకరానికి 40 చొప్పున అమర్చుకోవాలి.



3. రైతు పేరు: బద్దల రంగనాథ్, గ్రామం: మల్లెంపల్లి, మండలం: డోన్, జిల్లా: నంద్యాల, ఫోన్ నెంబర్: 9908483009.

**ప్ర. కందిలో మారుకా మచ్చల పురుగులు ఆశించినవి. నివారణ తెలపండి?**

జ: కందిలో మారుకా మచ్చల పురుగు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా నోవల్యూరాన్ 1 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 0.3 మి.లీ. లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా.ను లీటరు నీటిలో కలిపి వారంరోజుల వ్యవధితో 2 సార్లు పిచికారి చేసుకోవాలి.



4. రైతు పేరు: సుధాకర్, గ్రామం: వేంకటగిరి, మండలం: కోడుమూరు, జిల్లా: కర్నూలు, ఫోన్ నెంబర్: 7989084988

**ప్ర. శనగలో మొక్కలు వడలి పసుపుబారుతున్నాయి. నివారణ చెప్పగలరు?**

జ: శనగలో వేరు కుళ్ళు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రా.ను లీటరు నీటిలో కలుపుకొని మొక్కమొదలు దగ్గర నేల బాగా తడిచేలాగా మందు ద్రావణం పోసుకోవాలి.



5. రైతు పేరు: మోహన్‌రావు, గ్రామం: ఉప్పుగుప్తం, మండలం: జనకవరం పంగులూర్, జిల్లా: బాపట్ల, ఫోన్ నెంబర్: 9652540729

**ప్ర. మినుము ఆకులపై బూడిదరంగు మచ్చలు ఏర్పడ్డాయి. నివారణ తెలపండి?**

జ: మినుములో బూడిద తెగులు నివారణకు హెక్సాకొనజోల్ @ 2 మి.లీ. లేదా ప్రోపికొనజోల్ @ 1 మి.లీ.ను లీటరు నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాలి.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056153 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

6. రైతు పేరు: వెంకట నారాయణరెడ్డి, గ్రామం: పులివెందుల, మండలం: పులివెందుల, జిల్లా: వైఎస్ఆర్ కడప, ఫోన్ నెంబర్: 9502605789

ప్ర. **కుసుమ పంటలో పురుగు ఆకులను తినేస్తోంది. నివారణ తెలుపగలరు?**

జ: కుసుమ పంటలో ఆకుతినే పురుగు నివారణకు క్వినాల్ ఫాస్ @ 2 మి.లీ. లేదా క్లోరిపైరిఫాస్ @ 2.5 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ @ 1.6 మి.లీ.ను లీటరు నీటలో కలిపి మొక్కలు బాగా తడిచేలా మందు ద్రావణంతో తడపాలి.





7. రైతుపేరు: కె.బాల రంగస్వామి, గ్రామం: సంఘాల, మండలం: క్రిష్ణగిరి, జిల్లా: కర్నూలు, ఫోన్ నెంబర్: 9494951459

ప్ర. **వేరుశనగలో పొగాకు లద్దె పురుగులు ఆశించినవి. నివారణ తెలపండి?**

జ: వేరుశనగలో ఆకుముడత మరియు పొగాకు లద్దెపురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ @ 2.5మి.లీ.ను లీటరు నీటిలో కలుపుకుని పిచికారి చేసుకోవాలి.

8. రైతుపేరు: శ్రీనివాసరావు, గ్రామం: రామభద్రపురం, మండలం: రామభద్రపురం, జిల్లా: విజయనగరం, ఫోన్ నెంబర్: 9908484642

ప్ర. **మామిడిలో ఆకు జల్లెడ గూడు పురుగులు ఆశించినవి. నివారణ తెలపండి?**

జ: మామిడిలో ఆకు జల్లెడ గూడు పురుగు నివారణకు క్వినాల్ ఫాస్ @ 2 మి.లీ లేదా మోనోక్రోటోఫాస్ @ 1.6 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.





9. రైతుపేరు: గంటే వేణుగోపాల్, గ్రామం: గోశానిపల్లె, మండలం: డోన్, జిల్లా: నంద్యాల, ఫోన్ నెంబర్: 9494802021.

ప్ర. **క్యారెట్‌లో ఆకుల అడుగు భాగాన రసంపీల్చే పురుగులు అశించినవి, మచ్చలు ఏర్పడుతున్నాయి. నివారణ తెలపండి?**

జ: క్యారెట్‌లో రసం పీల్చే పురుగులు మరియు ఆకుమచ్చ, బూడిద తెగులు నివారణకు డైమిథోయేట్ @ 2 మి.లీ. మరియు హెక్సాకోనజోల్ @ 2 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి మొక్కలు పూర్తిగా తడిసేటట్లుగా పిచికారి చేసుకోవాలి.

10. రైతుపేరు: పి.వీరభద్రగౌడ్, గ్రామం: ఉండబండ, మండలం: విడపనకల్లు, జిల్లా: అనంతపురం, ఫోన్ నెంబర్: 9951305990

ప్ర. **మొక్కజొన్నలో ఆకులపై పొడవైన, గోళాకారపు గోధుమ రంగు మచ్చలు ఏర్పడుతున్నాయి. నివారణ తెలపండి?**

జ: మొక్కజొన్నలో టర్సికమ్ ఆకు ఎండు తెగులు నివారణకు మాంకోజెబ్ @ 2.5 గ్రా. తరువాత ఏడు రోజులకు కార్బండజిమ్ @ 1 గ్రా.ను లీటరు నీటిలో కలిపి మొక్కలు పూర్తిగా తడిసేటట్లుగా పిచికారి చేసుకోవాలి.



**"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"**

# సమీకృత రైతు సమాచార కేంద్రానికి రైతులు తరచూ అడిగే ప్రశ్నలు

1) రైతు పేరు: బి.చంద్రశేఖర్ రెడ్డి, గ్రామం: నాసారెడ్డి నగర్, మండలం: త్రిపురాంతకం, జిల్లా: ప్రకాశం, ఫోన్ నెంబర్: 9441849642.

**ప్ర: మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువ ఉంది. నివారణ తెలపండి?**

జ: మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్బోఫ్యురాన్ 3జి గుళికలు @ 8 కేజీలు ఎకరానికి మొక్కల సుడులలో వేసుకోవాలి.

2) రైతు పేరు: యన్.రామాంజనేయులు, గ్రామం: యు.రాజుపాలెం, మండలం: వీరపునాయనిపల్లి, జిల్లా: వై.యస్.ఆర్ కడప, ఫోన్ నెంబర్: 8500072144.

**ప్ర. నువ్వుల పంట వేసి 25 రోజులు అవుతుంది, గడ్డి జాతి కలుపు ఉంది. నివారణ చెప్పండి?**



జ : నువ్వుల పంటలో గడ్డి జాతి కలుపు నివారణకు క్విజలోఫాప్ ఇథైల్ @ 2 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

3) రైతు పేరు: రాజశేఖర్, గ్రామం: బొమ్మిరెడ్డి పల్లె, మండలం: కనిగిరి, జిల్లా: ప్రకాశం, ఫోన్ నెంబర్: 9618697341.

**ప్ర: అలసందలో ఆకులు వడలిపోతున్నాయి. నివారణ తెలపండి?**

జ: అలసందలో వేరుకుళ్ళు తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ @ 3 గ్రా.ను లీటరు నీటిలో కలిపి 7-10 రోజుల వ్యవధిలో 2 సార్లు మొక్క మొదళ్ళు పూర్తిగా తడిచేలా పోయాలి.

4) రైతు పేరు: అంజిరెడ్డి, గ్రామం: రుద్రవరం, మండలం: సంతనూతలపాడు, జిల్లా: ప్రకాశం, ఫోన్ నెంబర్: 7780220610.

**ప్ర: మినుములో లేత ఆకులు పసుపుబారుతున్నాయి. నివారణ తెలపండి ?**

జ: మినుములో ఇనుము ధాతులోపం నివారణకు అన్నభేది @ 5 గ్రా. + నిమ్మ ఉప్పు @ 1 గ్రా.ను లీటరు నీటిలో కలిపి వారంరోజుల వ్యవధితో 2-3 సార్లు పిచికారి చేసుకోవాలి.



5) రైతు పేరు: సీతారామయ్య, గ్రామం: సామంతపూడి, మండలం: దర్శి, జిల్లా: ప్రకాశం, ఫోన్ నెంబర్: 8520905785.

**ప్ర: శనగ పంట వేసి 20 రోజులు అవుతుంది, కలుపు ఉంది. ఏమి పిచికారి చేసుకోవాలో తెలపగలరు?**



జ: శనగలో కలుపు నివారణకు విత్తిన 25-30 రోజుల నుండి క్విజలోఫాప్ ఇథైల్ @ 400 మి.లీ.ను ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

6) రైతు పేరు: నటరాజు, గ్రామం: చాయాపురం, మండలం: వజ్రకరూర్, జిల్లా: అనంతపురం, ఫోన్ నెంబర్: 6302639828.

**ప్ర: మిరప పంట నాటి 20 రోజులయ్యింది. కలుపు నివారణకు ఏమి పిచికారి చేయాలో తెలుపగలరు?**

జ: మిరపలో గడ్డిజాతి కలుపు నివారణకు విత్తిన 30 రోజుల నుండి క్విజలోఫాప్ ఇథైల్ @ 400 మి.లీ.ను ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి కలుపుపై పిచికారి చేసుకోవాలి.

7) రైతు పేరు: రమీజ్, గ్రామం: చెరుకులపాడు, మండలం: వెల్దుర్తి, జిల్లా: కర్నూలు, ఫోన్ నెంబర్: 9963927240.

**ప్ర: మామిడిలో పూత చిన్న చిన్న ఆకులతో గుత్తులుగా ఏర్పడుతున్నది. నివారణ తెలపండి?**

జ: మామిడిలో మాల్ఫార్మేషన్ (malformation) నివారణకు కార్బెండిజమ్ @ 1 గ్రా. మరియు 5 రోజుల తరువాత నాఫ్తలిక్ ఎసిటిక్ యాసిడ్ @ 200 గ్రా.ను లీటరు నీటిలో కలిపి 7-10 రోజుల వ్యవధితో 2-3 సార్లు పిచికారి చేసుకోవాలి.

8) రైతు పేరు: రవి, గ్రామం: గోనెగండ్ల, మండలం: గోనెగండ్ల, జిల్లా: కర్నూలు, ఫోన్ నెంబర్: 9949163297.

**ప్ర: 25 రోజుల సొరకాయ పంటలో గడ్డిజాతి కలుపు ఉంది. నివారణ తెలుపగలరు?**

జ: సొరకాయ పంటలో కలుపు నివారణకు విత్తిన 30 రోజుల తరువాత నుండి ప్రొపక్విజాఫాప్ @ 250 మి.లీ.ను ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి.

**"చీడపీడలపై మీ సందేహాలను 8331056154 కు వాట్సప్ ఫోటో పంపండి. వాటిని నివృత్తి చేసుకోండి."**

TOLL FREE NUMBER 155251

రైతు భరోసా కేంద్రము

వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమీకృత రైతు సమాచార కేంద్రము

గన్నవరం

# రైతుల స్పందన

సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సలహా మేరకు వరిలో ఆకునల్లి నివారణకు ప్రొఫెనోఫాస్ – 2 మి.లీ.ను లీటరు నీటిలో కలుపుకొని పిచికారి చేశాను. పురుగు ఉధృతి చాలా వరకు తగ్గింది. వారికి నా ధన్యవాదములు.

జాకీర్ హుస్సేన్, చేబ్రోలు గ్రా., చేబ్రోలు మం., గుంటూరు జిల్లా, ఫోన్ : 9676247304.

శివయ్య, తాళ్ళపల్లి గ్రా., మాచర్ల మం., పల్నాడు జిల్లా, ఫోన్ : 6300808591

సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సలహా మేరకు పెసర పంటలో చిత్తపురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేశాను. చాలా వరకు తగ్గింది. పంట బాగుంది. సమాచార కేంద్రం వారికి నా ధన్యవాదములు

సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సలహా మేరకు ప్రత్తిలో పేనుబంక నివారణకు థయోమిథాక్సామ్ 0.2 గ్రా.ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేశాను. పురుగు ఉధృతి చాలా వరకు తగ్గింది. పంట బాగుంది. సమాచార కేంద్రం వారికి మా అభినందనలు.

రామయ్య, నాగూరు గ్రా., మంత్రాలయం మం., కర్నూలు జిల్లా, ఫోన్ : 8978974952.

నాగభూషణం, గూళ్యం గ్రా., కంబదూరు మం., అనంతపురం జిల్లా, ఫోన్: 9440230386.

సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సలహా మేరకు వేరుశనగ పంటలో పచ్చదోమ నివారణకు డైమిథోయేట్ ఏ 2 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి వారంరోజుల వ్యవధితో రెండు సార్లు పిచికారి చేశాను. పురుగు ఉధృతి చాలా వరకు తగ్గింది. సమాచార కేంద్రం వారికి ధన్యవాదాలు.

సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సలహా మేరకు మినుము పంటలో వెడల్పాకు మరియు గడ్డిజాతి కలుపు నివారణకు ఇమాజితాఫిర్ 200 మి.లీ.ను ఎకరాకు సరిపడా నీటిలో కలిపి పిచికారి చేశాను. కలుపు చాలా వరకు తగ్గింది. పంట బాగుంది. సమాచార కేంద్రం వారికి ధన్యవాదాలు.

ఎస్. వెంకటేశ్వర్లు, రెంటపల్లి గ్రా., పుల్లలచెరువు మం., ప్రకాశం జిల్లా, ఫోన్ : 7569788359.

రామిరెడ్డి, ఎం.హనుమాపురం గ్రా., డి.హిరేహాళ్ మం., అనంతపురం జిల్లా, ఫోన్ : 8978207680.

సమీకృత రైతు సమాచార కేంద్రం వారి సలహా మేరకు ఆముదం పంటలో దాసరి పురుగు నివారణకు నోవాల్యురాన్ 1 మి.లీ.ను లీటరు నీటిలో కలిపి పిచికారి చేశాను. పురుగు తగ్గింది. పంట బాగుంది. ధన్యవాదాలు.

"సాగులో సందేహమా? 155251 కు ఫోన్ చేయండి. ఒక్క ఫోన్ కాల్‌తో అన్నదాతల సందేహాల నివృత్తి"





# ఎరువుల కల్తీ గుర్తించండి ఇలా...!




| కల్తీ చేసే పదార్థం | గుర్తింపు పద్ధతి |
|---|---|
| ఉప్పు, పొటాష్.. | యూరియా గ్లాసులో వేసి నీటిలో కరిగిస్తే పూర్తిగా కరిగి గ్లాస్ చల్లగా అనిపిస్తుంది. ఒకవేళ కల్తీ జరిగితే చల్లదనం ఉండదు. |




| కల్తీ చేసే పదార్థం | గుర్తింపు పద్ధతి |
|---|---|
| బంకమన్ను, రాక్ ఫాస్ఫేట్.. | డి.ఎ.పి. పొడిని మామూలు సున్నంతో సింగిల్ సూపర్ ఫాస్పేట్ కలిపి రుద్దిన /నలిపినా ఘాటయిన అమ్మోనియా వాసన వస్తుంది. ఇలా రాకపోతే ఆ ఎరువు డి.ఎ.పి. కాదు. ఒక వేళ తక్కువగా వస్తే దానిలో కల్తీ జరిగినట్లు. |






| కల్తీ చేసే పదార్థం | గుర్తింపు పద్ధతి |
|---|---|
| బంకమన్ను జిప్సం.. | పరీక్ష నాళికలో 1 గ్రాము ఎరువును 5 మిలీ డిస్టిల్ నీటిని కలిపి బాగా షేక్ చేసి వడపోయాలి. దానికి 5-6 చుక్కల సిల్వర్ నైట్రేట్ ద్రావణం కలిపితే పసుపు పచ్చని అవశేషం ఏర్పడితే అందులో ఫాస్ఫేట్ ఉన్నట్లు. |




| కల్తీ చేసే పదార్థం | గుర్తింపు పద్ధతి |
|---|---|
| ఇసుక, ఉప్పు, ఇటుక పొడి. | పరీక్ష నాళికలో 1 గ్రాము ఎరువుకు 5 మిలీ డిస్టిల్ నీటిని కలిపితే చాలావరకు కరిగిపోతుంది. కొన్ని కణాలు మాత్రం నీటిపై తేలుతాయి. ఒకవేళ కరగక అడుగున పేరుకుంటే కల్తీ జరిగిందని నిర్ధారించుకోండి. |




| కల్తీ చేసే పదార్థం | గుర్తింపు పద్ధతి |
|---|---|
| రాక్ ఫాస్ఫేట్ | కాంప్లెక్స్ ఎరువు పొడిని మామూలు సున్నంతో కలిపి సింగల్ సూపర్ ఫాస్ఫేట్, రుద్దినా/నలిపినా ఘాటయిన అమ్మోనియా వాసన మిశ్రమ ఎరువు వస్తుంది. రాక్ ఫాస్ఫేట్, సింగల్ సూపర్ ఫాస్ఫేట్ ను కాంప్లెక్స్ ఎరువుగా విక్రయిస్తున్నప్పుడు ఈ పరీక్ష ఉపయోగపడుతుంది. మిశ్రమ ఎరువును కాంప్లెక్స్ ఎరువుగా విక్రయిస్తున్నప్పుడు ప్రయోగశాలకు పంపవలిసిందే. |




| కల్తీ చేసే పదార్థం | గుర్తింపు పద్ధతి |
|---|---|
| మెగ్నీషియం సల్ఫేట్ | పరీక్ష నాళికలో 1 గ్రాము ఎరువును 5 మిలీ డిస్టిల్ నీటిని కలిపితే బాగా షేక్ చేసి వడపోయాలి. వడపోసిన నీటికి 8-10 చుక్కల విలీన సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణం వేయాలి. జెల్లీ లాంటి అవశేషం ఏర్పడుతుంది. దానికి 10-12 చుక్కల ఘాడత సోడియం హైడ్రాక్సైడ్ ద్రావణం వేయాలి. జెల్లీ లాంటి అవశేషం కరగకపోతే కల్తీ జరిగిందని నిర్ధారించుకోండి. |

**వ్యవసాయ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**